కాంగ్రెస్‌తోనే కష్టాలు దూరం

- మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నవీపేట్


మాట్లాడుతున్న మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో ప్రజల రైతుల, ఉద్యోగుల, మహిళల, కార్మికుల యువకుల కష్టాలు దూరం అవుతాయని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు ఆశాజ్యోతి కాలనీ, బినోల, గాంధీ నగర్ గ్రామాలలో ఇంటింటికి కాంగ్రెస్ మేనిఫెస్టో పత్రాలను పంచుతూ శనివారం ప్రచారం చేశారు. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నాయని మూడోసారి మోసపోవద్దని సూచించారు. ఆశాజ్యోతి కాలనీలో మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు సుధాకర్ రావు, జిల్లా నాయకులు గడుగు గంగాధర్, తాహెర్ బిన్ హుందాన్, నగేష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సివిల్ కానిస్టేబుల్‌కు సన్మానం

నవతెలంగాణ-సదాశివనగర్


యువకుడితో పాటు తల్లిదండ్రులకు సన్మానం

సదాశివ నగర్ మండల కేంద్రంలో సివిల్ కానిస్టేబుల్ జాబ్‌కు ఎంపికైన ఆస ఉపేందర్‌ను వారి తల్లి తండ్రులను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య సన్మానించారు. వ్యవసాయ కుటుంబాల నుండి కష్టపడి చదివి సివిల్ కానిస్టేబుల్ జాబ్‌కు ఎంపిక కావడంతో తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తెచ్చినందుకు వారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. డిపార్ట్మెంట్లో ఇంకా పై స్థాయికి ఎదగాలని గ్రామంలో యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నగర్ మండల యూత్ అధ్యక్షుడు కోతిలింగారెడ్డి, నగర్ మండల మహిళా అధ్యక్షురాలు జగ్గస్వరూప, ఎస్సీ విభాగం మండల జనరల్ సెక్రెటరీ జగ్గ బాలరాజ్, గ్రామ అధ్యక్షుడు చిందం రాజయ్య, మద్దెల సత్యం, జగ్గ రంజిత్, కొరి శీను, కొండ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్ష మెజార్టీ లక్ష్యం



- విభేదాలు వీడి.. కేసీఆర్ గెలుపునకు కృషి చేయండి
- బీఆర్ఎస్ పథకాలను ఇంటింటికీ ప్రచారం చేయండి
- కార్యకర్తలకు, నాయకులకు మంత్రి కేటీఆర్ దిశా నిర్దేశం


మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-కామారెడ్డి

సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నట్టు తెలవగానే గెలుపు ఖాయం అయిందని, లక్ష మెజార్టీ లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని మంత్రి కేటీఆర్ సూచించారు. విభేదాలు వీడి.. పార్టీ అభివృద్ధికి, కేసీఆర్ గెలుపునకు కృషి చేయాలని సూచించారు.

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మినీ స్టేడియం నిర్మాణానికి శనివారం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, విప్ గంపగోవర్ధన్, ఎంపీ బీబీపాటిల్‌తో కలిసి ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.


హాజరైన కార్యకర్తలు, నాయకులు, ప్రజలు

కామారెడ్డి నియోజకవర్గంలో 22 ఎకరాలలో ఆటోనగర్ ను ఏర్పాటు చేస్తున్నామని, బీడీ కార్మికులకు జీవన ప్రతి కోసం ప్రస్తుతమున్న ఘటన డేట్ ను తొలగించేందుకు గంప గోవర్ధన్ కోరిక మేరకు కేసీఆర్‌తో మాట్లాడినట్టు తెలిపారు. ఏ గ్రామ నాయకులు ఆ గ్రామంలోనే కష్టపడి పనిచేసి అత్యధిక మెజార్టీ తీసుకురావడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు సూచించారు.

ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ ప్రజల మద్దతుతో 9 సంవత్సరాలలో కామారెడ్డికి మెడికల్ కాలేజ్ రోడ్లు తదితర వాటిని అభివృద్ధి చేయడానికి నిధుల వరద పారించారని అన్నారు. ఎన్నికలలో కష్టపడి కేసీఆర్‌ను గెలిపించుకుందామని అన్నారు.

ఈ సందర్భంగా కామారెడ్డిలో ఏర్పాటు చేయవలసిన వాటిపై మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. కామారెడ్డి నిజాంసాగర్ చౌరస్తాలో ట్రాఫిక్ పెరిగిపోతున్నం దున అక్కడ ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలని, ఇంజనీరింగ్ కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరారు. పెద్ద చెరువు వద్ద మినీ ట్యాంక్ బండ్ పనులు పూర్తి చేయాలని పబ్లిక్ గార్డెన్ అభివృద్ధి చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయని అభివృద్ధి మాత్రం జరగలేదని బీఆర్ఎస్ పార్టీ వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేనిఫెస్టోతో సంబంధం లేకుండా కేసీఆర్ స్వయంగా పరిశీలించే పథకాలను ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయం అన్నారు.

అనంతరం మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేటి సమస్య విద్యుత్ సమస్య పరిష్కారం కేసీఆర్ తోనే పూర్తయిందని తెలంగాణ వస్తే తెలంగాణ చీకటిమేమవుతుందని అన్న వారు నేడు తెలంగాణనే రైతులకు ఉచిత విద్యుత్తు అందిస్తూ 24 గంటల విద్యుత్తును ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్, డి సీ ఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్ర సేనారెడ్డి, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, మండల పార్టీ ప్రెసిడెంట్లు, వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాధనం దుర్వినియోగం

- నలుగురికి నాలుగు హెలికాప్టర్‌ల వినియోగమా..?
- రోడ్లమీద వస్తే అడ్డుకుంటారనే భయం
- విభేదాలున్న నాయకులను బుజ్జగించేందుకే కేటీఆర్ పర్యటన : మాజీ మంత్రి షబ్బీర్‌అలీ విమర్శ

నవతెలంగాణ-కామారెడ్డి


ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

కేసీఆర్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం కేటీఆర్ పర్యటన అనంతరం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సమావేశానికి హరీష్ రావు ఒక హెలికాప్టర్, కేసీఆర్ ఒకటి, కేటీఆర్, కవిత ఒక హెలికాప్టర్ నలుగురు నాలుగు హెలికాప్టర్‌లు వాడుకుంటూ కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు.

హైదరాబాద్ కు 100 కిలోమీటర్ల దూరం ఉన్న కామారెడ్డికి హెలికాప్టర్‌లో వచ్చారంటే కెసిఆర్ కుటుంబం రోడ్డుపై ప్రయాణించే పరిస్థితి లేదని ప్రజలు ఎక్కడికక్కడ అడ్డుకునే పరిస్థితి నెలకొన్నదన్నారు.కాంగ్రెస్ పార్టీ వేసిన గోదావరి పైపులు నాణ్యత లేక కాదు, అలిగిన గంప గోవర్ధన్ కు బుజ్జగింపులో భాగంగానే 195 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు.

కామారెడ్డిలో పోటీకి రాకముందే బీ ఆర్ఎస్ వాళ్ళ దోపిడీ మొదలైందని, కామారెడ్డిలో జరిగింది కార్యకర్తల సమావేశం కాదు నాయకుల బుజ్జగింపు సభగా ఆయన వర్ణించారు. కెసిఆర్‌ని వారి నాయకుల కమీషన్ల పంపకాల కుమ్ములాటలే ఓడిస్తాయన్నారు.

ఆరోజు పొత్తులో భాగంగా నన్ను ఓడించడానికి ప్రయత్నం చేశారని, పొత్తు ధర్మాన్ని కూడా పాటించకుండా టీఆర్ఎస్ నాయకునికి బీఫామ్ పైసలకు అమ్ముకొని నన్ను ఓడించే కుట్ర చేశారని అన్నారు. అవినీతిలో కూరుకుపోయిన మీ కుటుంబం అవినీతి గురించి మాట్లాడే నైతిక హక్కును కోల్పోయింది అన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో దళిత బంధు ఇవ్వడానికి బిఆర్ఎస్ నాయకుల సంభాషణ దేవునిపల్లి శ్రీనివాస్ బి ఆర్ ఎస్ జనరల్ సెక్రెటరీ, ప్రశాంత్ టీ ఆర్ ఎస్ వి నాయకుని మధ్య జరిగిన సంభాషణ వారి లంచగొండితనానికి నిదర్శనం అన్నారు.

నేటి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని ఖేమాజ్ కల్లాలీలో ఆదివారం నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళానికి మండలంలోని కార్యకర్తలు భారీ ఎత్తున తరలి రావాలని ఖేమాజ్ కల్లాలీ సర్పంచ్ రమేష్ రావ్ దేశాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామగ్రామాన రైతులు, వ్యాపారస్తులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఉదయం 11 గంటలకు హాజరై ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పత్రిక పంపిణీ వ్యవస్థను వృత్తిగా గుర్తించాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్


ఎమ్మెల్యేను కలిసి ఏజెంట్లు

వార్తపత్రిక పంపిణీ వ్యవస్థను కూడా ఒక వృత్తిగాగుర్తిం చాలని, ఏజెంట్‌లకు, బాయ్‌లకు రుణాలు అందజేయాలని నిజామాబాద్ అర్బన్ డైలీ న్యూస్ పేపర్ ఏజెంట్స్ అండ్ బాయ్స్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ గౌడ్ కోరారు. శనివారం అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ పిలుపుమేరకు నిజామాబాద్ టౌన్ పరిధిలోని పత్రిక ఏజెంట్లు హకర్లు అందరూ ఐక్యంగా ఎమ్మెల్యేను కలిసారు. ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి పేద విద్యార్థులు యువకులు పత్రిక పంపిణీ రంగాన్ని ఆసరా చేసుకొని వారి వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని చెప్పారు ఇట్టి యువత స్థానిక ప్రభుత్వ రంగ బ్యాంకులో ఇతర కో-ఆపరేటివ్ సంస్థలు కానీ రుణాల మంజూరులో నిర్లక్ష్యం వహిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ డైలీ న్యూస్ పేపర్ ఏజెంట్స్ అండ్ బాయ్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం.. ప్రచారార్భాటమే

- విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి లేదు : మల్యాలగోవర్ధన్
- రోడ్లపై వంటావార్పుతో మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన

నవతెలంగాణ-కంఠేశ్వర్


వంటావార్పుతో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు, నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అల్పాహారం ప్రచార అర్భాటం తప్ప, చిత్తశుద్ధి లేదని విమర్శించారు మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్యాలగోవర్ధన్ విమర్శించారు. వంట చేసే మధ్యాహ్న భోజన కార్మికులం దరూ రోడ్లపై రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో ఉంటే, అల్పాహారాన్ని ఏ విధంగా వండి అట్ట హాసంగా ప్రారంభించారో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రారంభించిన మంత్రులు ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త 10వ రోజు సమ్మెలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ధర్నా చౌక్ వద్ద రోడ్లపై శనివారం వంటావార్పు చేసి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనేక ప్రభుత్వ పాఠశాలల్లో ఇళ్లలో నుండి విద్యార్థులు టిఫిన్ బాక్సులు తెచ్చుకొని తింటున్నారని, అన్నానికే దిక్కులేదు అల్పా హారానికి ఎక్కడిదిని విద్యార్థులు వాపోతున్న ఘటనలు కనబడుతున్నాయని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అల్పాహారానికి సరిపడా సరుకులను, గుడ్లను, ఇతర వస్తువులను ప్రభుత్వమే సరఫరా చేసి కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి నాయకులు లక్ష్మి సుజాత, నిరంజన, సురేందర్ రెడ్డి తుకారం నాయక్, బాలరాజు పర్వవ్వ, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పోటీతో దేశం చూపు.. కామారెడ్డి వైపు

- విభేదాలు పక్కన పెట్టి కేసీఆర్ గెలుపుకోసం పనిచేయండి
- పోటీ అనుకున్న రోజే గెలుపు ఖాయం అయింది
- పార్టీ అమలు చేస్తున్న పథకాలపై ప్రచారం చేయండి
- కార్యకర్తలకు, నాయకులకు మంత్రి కేటీఆర్ దిశానిర్దేశం

నవతెలంగాణ-కామారెడ్డి



'రాష్ట్రంలో ఏ పార్టీ ప్రకటించక ముందే తమ అభ్యర్థులను బీఆర్ఎస్ పార్టీ ప్రకటించింది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించినప్పటికీ రాష్ట్రంలో ఏ నియోజకవర్గంపైనా చర్చ జరగకుండా కేవలం కామారెడ్డి నియోజకవర్గంపైన తీవ్ర చర్చ జరుగుతుంది. ఇక్కడి నుంచి సీఎం కేసీఆర్ పోటీ చేస్తుండటంతో దేశం చూపు కామారెడ్డి వైపు నిలిచిందని' మంత్రి కేటీఆర్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మినీ స్టేడియం నిర్మాణానికి శనివారం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, విప్ గంపగోవర్ధన్, ఎంపీ బీబీపాటిల్‌తో కలిసి ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

వివరాలు మెయిన్‌లో..

న్యాయసహాయం అవసరమున్న వారికి సహకారం అందించాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సేవలు భేష్ : ప్రశంసించిన హైకోర్టు జడ్జీలు పి.సామ్ కోషి, సి.సుమలత

నవతెలంగాణ-కంఠేశ్వర్



వికలాంగులకు వీల్‌చైర్‌లు అందజేత

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో గొప్పగా ఉన్నాయని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.సామ్ కోషి మాట్లాడుతూ ప్రశంసించారు. సమాజంలో సహాయం అవసరమైన వారికి సహకారం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇదివరకు ఇద్దరు ట్రాన్స్ జెండర్ లకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించడం, ప్రస్తుతం మరో ఇద్దరు బాధిత మహిళలకు ఉద్యోగ నియామకాలు జరిపేలా కృషి చేయడం అభినందనీయమన్నారు. ఇకముందు కూడా మరింత విస్తృతస్థాయిలో కార్యక్రమాలను చేపడుతూ, నిజామాబాద్ జిల్లాను ఆదర్శంగా నిలపాలని సూచించారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం లీగల్ సర్వీసెస్ మాడ్యూల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు పి.సామ్ కోషి, సి.సుమలత ముఖ్య అతిథులుగా విచ్చేయగా జిల్లా జడ్జి కె.సునీత, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి తదితరులు బొకేలు, పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. జిల్లా యంత్రాంగం, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్‌ల సహకారంతో వివిధ వర్గాల వారికి హైకోర్టు జడ్జీల చేతుల మీదుగా లబ్ది చేకూర్చారు. దివ్యంగులకు వీల్ చైర్లు, హైస్కూల్ విద్యార్థినులకు సైకిళ్ళు, స్నేహ సొసైటీకి చెందిన 18 మంది బధిరులకు వినికిడి పరికరాలు, చింతకుంట వృద్ధాశ్రమానికి న్యాయవాది తులసీదాస్ అందించిన 50 బ్లాంకెట్లు, పలువురికి బియ్యం బస్తాలు, లోక్ అదాలత్‌లో పరస్పర రాజీ మార్గం ద్వారా పరిష్కారమైన కేసులకు సంబంధించి బాధితులకు నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఇద్దరు బాధిత మహిళలకు గ్రామ పంచాయతీలలో స్వీపర్లుగా ఉద్యోగాలు కల్పిస్తూ నియామక పత్రాలను అందజేశారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగ కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు.

హైకోర్టు న్యాయమూర్తి, నిజామాబాద్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి సి.సుమలత మాట్లాడుతూ, విరామం లేని విధి నిర్వహణలో నిమగ్నమవుతూనే సమాజంలోని వివిధ వర్గాల వారి కోసం సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని డీ.ఎల్.ఎస్.ఏ ప్రతినిధులను అభినందించారు.

జిల్లా జడ్జి కె.సునీత మాట్లాడుతూ వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశామని, ట్రాన్స్ జెండర్లకు పొరుగు సేవల పద్ధతిపై ఉద్యోగాలు కల్పించామని గుర్తు చేశారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వ్యవస్థను, లీగల్ ఎయిడ్ క్లినిక్ లను కొనసాగిస్తున్నామని తెలిపారు. లోక్ అదాలత్ ల ద్వారా పరస్పర రాజీ మార్గంగా 38497 కేసులను పరిష్కరించి, బాధితులకు రూ. 22.55 కోట్ల పరిహారం ఇప్పించినట్టు తెలిపారు.

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు, పలువురికి ఉద్యోగ అవకాశాలకు కల్పించేందుకు డీ.ఎల్.ఎస్.ఏ చూపిన చొరవ ప్రశంసనీయమని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఎస్.గోవర్ధన్, కార్యదర్శి పద్మావతి, హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు రాజేందర్ రెడ్డి, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవదాస్ చందక్ పాల్గొన్నారు.

కౌన్‌బనేగా బోధన్ బాహుబలి?

- ప్రతిష్టాత్మకంగా బోధన్ అసెంబ్లీ సమరం
- పోటాపోటీగా ప్రధాన పార్టీల ప్రచారం
- అధికార పార్టీ హ్యాట్రిక్ కొట్టేనా?
- సుదర్శన్ రెడ్డి రేసు పెంచేనా?
- బీజేపీ నుంచి బరిలో ఇద్దరు
- శరత్‌రెడ్డి పయనమెటు?

నవతెలంగాణ-నవీపేట్



బోధన్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు త్రిముఖ పోటీతో ప్రతిష్టాత్మకంగా జరగనున్నాయి. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి పార్టీల టికెట్ల కోసం ఇద్దరేసి పోటీ పడుతుండగా ప్రస్తుతం అధికార బీఆర్ఎస్ ఎమ్మెల్యే షకీల్‌కు ఇది వరకే టికెట్ ఖరారు అయింది. బీఆర్ఎస్ మిత్రపక్షం ఎంఐఎం పోటీలో లేకుంటే త్రిముక పోటీ ఖాయంగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మూడోసారి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహ ప్రతి వ్యూహాలతో ఎత్తుకు పై ఎత్తు ప్రణాళికలు రచిస్తున్నాయి.

అధికార పార్టీ హ్యాట్రిక్ కొట్టేనా?

అధికార బిఆర్ఎస్ ముచ్చటగా మూడోసారి బోధన్ లో గెలిచి హ్యాట్రిక్ కొట్టేందుకు ఎమ్మెల్యే షకీల్ అమీర్ నియోజకవర్గంలో ప్రచారం మొదలుపెట్టారు. కెసిఆర్ సంక్షేమ పథకాలతో పాటు ఆయన సతీమణి ఆయేషా ఫాతిమా ట్రస్టు ద్వారా నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలతో ప్రజలతో మమేకమై కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే నాయకులు, కార్యకర్తలు మహిళలతో కలుస్తూ వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ భరోసా కల్పించడం బలం చేకూర్చింది. ఎమ్మెల్యే షకీల్ అమీర్ గత రెండు పర్యాయాలు అధికారంలో ఉండి అందుబాటులో ఉండరనే ఆరోపణతో పాటు గతంలో రెండుసార్లు బిఆర్ఎస్ గెలుపుకు కృషిచేసిన శరత్ రెడ్డి తో పాటు మోహన్‌రెడ్డి, మైనార్టీ నాయకులు దూరం అవడం, రెండవ శ్రేణి నాయకులపై వ్యతిరేకత ఉండడం బలహీనతగా మారింది. అయినప్పటికీ వీటన్నింటిని దాటి మూడోసారి గెలిచి మంత్రి పదవి దక్కించుకోవాలనే దృఢ నిశ్చయంతో ఎమ్మెల్యే షకీల్ ఆమీర్ కష్టపడుతున్నారు.

కాంగ్ "రేసు" పెంచేనా..?

బోధన్ కాంగ్రెస్ టికెట్ కోసం మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి తో పాటు కెప్టెన్ కరుణాకర్ రెడ్డి పోటీ పడుతున్నారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్‌కు పెద్దదిక్కుగా ఉన్న సుదర్శన్ రెడ్డికే టికెట్ వస్తుందని చెబుతున్న కెప్టెన్ వర్గీయులు సైతం టికెట్ తమకేనని ఆశతో ఉన్నారు. సుదర్శన్ రెడ్డి ప్రచార మొదలుపెట్టి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తూ కేంద్ర రాష్ట్ర పార్టీల వైఫల్యాలను, గతంలో ఆయన మంత్రిగా చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తూ కాంగ్రెస్ ను గెలిపిస్తేనే రైతులు, యువత మరియు మహిళలల సంక్షేమం సాధ్యమవుతుందని ప్రత్యామ్నాయం తామేనని జోరుగా ప్రచారం చేస్తూ చేరికలతో రేసు పెంచే ప్రయత్నం చేస్తున్నారు. ఎమ్మెల్యేపై క్షేత్రస్థాయిలో ఉన్న వ్యతిరేకతను వినియోగించుకోవడం, యువతను మరింత ఆకర్షించలేకపోవడం, ద్వితీయ శ్రేణి నాయకత్వం క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పనిచేయకపోవడం ప్రధాన వైఫల్యాలుగా మారాయి. కెప్టెన్ కరుణాకర్ రెడ్డి మద్దతు, మైనార్టీ ఓట్లతో పాటు యువత, ప్రతిపక్ష పార్టీల నాయకులను ఆకర్షిస్తేనే రేసులో కాంగ్రెస్ ముందు ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

బీజేపీ నుంచి బరిలో ఇద్దరు

బోధన్ బిజెపి టికెట్ కోసం వడ్డీ మోహన్ రెడ్డి, మేడిపాటి ప్రకాశ్‌రెడ్డిలు పోటీ పడుతున్నారు. బిజెపి నియోజకవర్గ టికెట్లు ఇప్పటికీ ఖరారు చేయకపోవడంతో టికెట్ ఎవరికీ దక్కుతుందోనని కార్యకర్తల్లో సందిగ్ధత నెలకొంది. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలతో పాటు శుభకార్యాలు సన్మానాలు పరామర్శలతో ఇద్దరు ప్రచారంలో హోరెత్తిస్తున్నారు. అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసి పని చేస్తామని పార్టీ కార్యక్రమ ప్రసంగాల్లో చెబుతున్నప్పటికీ టికెట్ ఖరారు తర్వాత మార్పు రావచ్చనే సందేహం కార్యకర్తల్లో ఉంది. అధిష్టానం ఆదేశానుసారం ఇద్దరు కలిసి జోడెద్దుల్లాగా క్షేత్రస్థాయిలో కష్టపడితే గెలవడం అసాధ్యం కాకపోవచ్చనే భావన బిజెపి వర్గాల్లో ఉంది.

"శరత్" రెడ్డి పయనమెటు?

బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి ఎమ్మెల్యే షకీల్ ఆమీర్ మధ్య గత కొంతకాలంగా పచ్చ గడ్డి వేస్తే భగ్గు మనేంత విభేదాలు ఏర్పడడంతో ఎలాగైనా ఎమ్మెల్యే షకీల్‌ను ఓడించేందుకు కంకణం కట్టుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అతనికి ఎంఐఎం కౌన్సిలర్ల మద్దతు పుష్కలంగా ఉండడంతో ఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేయొచ్చనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

తల్లి తూము శివమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలతో పాటు బోధన్ లో 5 రూపాయల భోజనం ఏర్పాటు చేసి ప్రజల్లో ఆదరణను పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధాన పార్టీలు టికెట్ ఇస్తే గెలుపే లక్ష్యంగా పనిచేయడం లేదా షకీల్ ను ఓడించేందుకు ప్రత్యర్థి గెలుపు గుర్రాలకు సైతం మద్దతు ఇచ్చేందుకు వెనకాడబోడని అనుచరులు చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ మరో రెండు నెలల్లో బోధన్ బాహుబలి ఎవరనేది తెరపడనుంది.

పట్టుదల ఉంటే ఏదైనా సాధించొచ్చు


సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-వర్ని

పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాసుల రోహిత్ తెలిపారు. మండలంలోని మారుమూల గ్రామమైన శ్యామ్‌రావు తాండ గ్రామానికి చెందిన బర్దావల్ కల్లా నాయక్ కుటుంబం నుంచి ఇద్దరు మనుమళ్లు ఇద్దరు మనమరాలు ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సంపాదించడంతో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాసుల రోహిత్ శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు. వారిని కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ మనిషిలో పట్టుదల, తపన ఉంటే ఏదైనా సాధిస్తారని అన్నారు. ఓకే కుటుంబంలో నుంచి నలుగురు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక కావడం చాలా గర్వకారణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్ని మండలాధ్యక్షులు కులకర్ణి సురేష్ బాబా, ఓబీసీ జిల్లా కార్యదర్శి గబ్బర్ సింగ్, కిసాన్ ఖేత్ మండల అధ్యక్షులు శనిగరం కిషన్, మైనారిటీ సెల్ మండలాధ్యక్షులు శంషుద్దీన్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలూర్ సొసైటీ చైర్మన్‌ను సన్మానించిన ఉపాధ్యాయ బృందం


సొసైటీ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

ఇటీవల ఆలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన తంబూరి శ్రీనివాస్‌ను మండలంలోని ఇస్సపల్లి పాఠశాల తరపున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజాగంగారాం, సర్పంచ్ దార్ల దీవెన, రైతు సమన్వయ సమితి నాయకులు దార్ల రాజు, ఎంపీటీసీ లినిత మహేష్, ఉపసర్పంచ్ మల్లేష్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులు జగదీష్, ఎస్‌పీ కృష్ణారెడ్డి, భానుప్రకాష్, శ్రీనివాస్, మాలతి, వీణా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడితే విజయం సాధ్యమే

- కమ్మర్‌పల్లి ఎస్ఐ రాజశేఖర్


కొలువు సాధించిన వారికి ఎస్ఐ సన్మానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కష్టపడితే విజయం సాధ్యమేనని కమ్మర్‌పల్లి ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. ఇటీవల ప్రకటించిన కానిస్టేబుల్స్ ఫలితాల్లో విజయం సాధించిన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువతీ యువకులను ఎస్ఐ రాజశేఖర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఘనంగా సన్మానించారు. శాలువాల పూలమాలలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత సమయం వృథా చేయకుండా లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడితే ఫలితాలు వస్తాయనడానికి ఈ కానిస్టేబుల్స్ నిదర్శనం అన్నారు. సమయం చాలా విలువైందని, దానిని మనం ఎలా సద్వినియోగం చేసుకుంటామనే దానిపైనే విజయం ఆధారపడి ఉంటుందన్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో ప్రజలకు సేవలు అందించడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. చేసే ఉద్యోగం ఏదైనా ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించడమే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


భద్రతను అందించే గొప్ప లక్ష్యంతో హెల్మెట్లు పంపిణీ


హెల్మెట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

యువతీ యువకుల విలువైన జీవితాలు రోడ్డు ప్రమాదాల బారినపడి పోకుండా భద్రతను అందించే గొప్ప లక్ష్యంతో మంత్రి ప్రశాంత్‌రెడ్డి హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ సక్కారం అశోక్ అన్నారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి తన సొంత ఖర్చులతో ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు అందజేసిన యువకులకు తన సొంత ఖర్చులతోనే వేలాది మంది యువకులకు హెల్మెట్లు వితరణ చేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని బషీరాబాద్ గ్రామంలో యువకులకు హెల్మెట్లను సర్పంచ్ అశోక్, బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు, హెల్మెట్ల వితరణ మంత్రి ప్రశాంత్‌రెడ్డి మానవీయ సేవా కార్యక్రమానికి నిదర్శనం అన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణాలు చేసేటప్పుడు యువకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లతో పాటు హెల్మెట్లు అందజేయడం పట్ల యువకులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు గంగారెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బైకాని మహేష్, సోషల్ మీడియా మండల కన్వీనర్ బొడ దేవేందర్, యూత్ అధ్యక్షులు పెద్ది దిలీప్, ఉపసర్పంచ్ కస్తూరి విక్రమ్, సీనియర్ నాయకులు నర్రా మోహన్, ఏనుగుందుల శ్రీనివాస్, నెల్ల రమేష్, జగదీష్, కట్ట సాగర్, నల్ల ప్రశాంత్, పార్వతి రాజు తదితరులు పాల్గొన్నారు.

నలంద పాఠశాలలో ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సమావేశం


సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లి నలంద పాఠశాలలో ఒలంపియాడ్ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇప్పటివరకు జరిగిన పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ప్రగతి, పురోగతి వివరాలు పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యకు సంబంధించిన ప్రణాళికలు స్టడీ ప్లాన్స్, ప్రతిరోజు నిర్వహిస్తున్న లిస్లిప్ టెస్ట్‌లకు సంబంధించిన అంశాలు అన్ని సబ్జెక్టుల వారీగా అవలంబిస్తున్న నూతన విద్యా విధానాల గురించి, తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థుల పురోగతి కోసం నిర్వహిస్తున్న స్పెషల్ క్లాసుల గురించి, తల్లిదండ్రులతో చర్చించడం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. తద్వారా విద్యార్థులకు సంబంధించిన విషయాలు తల్లిదండ్రులు తెలుసుకోవడంతో పాటు తల్లిదండ్రుల సలహాలు సూచనలు కూడా తీసుకోవడం కోసం ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు కూడా వారి సూచనలు సలహాలు అందజేశారు. సమావేశంలో పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హానరరీ డైరెక్టర్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరంలోని నాందేవ్‌వాడలోని (యస్.సి బాలుర వసతి గృహం) తెలంగాణ స్టడీ సర్కిల్‌లో హానరరీ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తించుటకు పి.జి పూర్తిచేసి అకౌంట్స్ అడ్మినిస్ట్రేషన్ నందు అనుభవం గల వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంబంధిత అధికారులు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్టడీ సర్కిల్ నందు శిక్షణ తీసుకునే విద్యార్థులకు గ్రూప్-1, గ్రూప్-2 ఇతర పోటీ పరీక్షలలో ఉద్యోగాలు పొందే విధంగా వారికి నైపుణ్యతతో కూడిన మెళకువలను తెలియజేసే విధంగా వయస్సు 61 సంవత్సరాలకు మించవద్దని పేర్కొన్నారు. ఈ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంతకుముందు హానరరీ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తించిన వారు అనర్హులని పేర్కొన్నారు. ఈ దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు జిల్లా సమీకృత కార్యాలయ కాంప్లెక్స్‌లోని షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం రూం నెంబర్.102లో సంప్రదించాలని సూచించారు.

తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం

- బోధన్ ఎమ్మెల్యే షకీల్

నవతెలంగాణ-ఎడపల్లి

సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం సుమారు రెండు సంవత్సరాల క్రితం రూర్బన్ పథకం కింద లక్షల రూపాయలతో నిర్మించిన భవనాలను ఆయన అధికారికంగా ప్రారంభించారు. 25 లక్షల రూపాయలతో నూతన గ్రంథాలయ భవనం, 50 లక్షల రూపాయలతో పశు వైద్యశాల భవనం, కోటి రూపాయలతో క్రీడ ప్రాంగణం, కోటి రూపాయలతో మినీ స్టేడియం, కోటి రూపాయలతో కళ్యాణ మండపం కనెక్షన్, అలాగే ఎడపల్లిలో నిర్మాణం చేపట్టనున్న రజక సంఘం భవన నిర్మాణానికి సుమారు పది లక్షల రూపాయలను ఆయన మంజూరు చేస్తూ శంకుస్థాపన చేశారు. అలాగే వారాంతపు సంతలో 50 లక్షల రూపాయలతో నిర్మించిన చేపల మార్కెట్ భవనం, 50 లక్షల రూపాయలతో వారంతపు షెడ్లను ఆయన ప్రారంభోత్సవం చేశారు. ముదిరాజ్, గౌడసంఘ భవన నిర్మాణానికి త్వరలో నిధులను తప్పకుండా మంజూరు చేస్తానని ఆయన హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎండి షకిల్ అమీర్ మాట్లాడారు. దేశంలోనే ఎక్కడా లేని సంక్షేమ పథకాలను తెలంగాణ


భవనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేయడం గర్వకారణంగా ఉందన్నారు. షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, రైతుబీమా, రైతుబంధు, రైతు రుణమాఫీ లాంటి పథకాలను అమలు చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందంజలో సీఎం కేసీఆర్ ఉంచారని ఎమ్మెల్యే ఎండి షకీల్ అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి సీఎం కేసీఆర్‌కు ఇటుగా బోధన్ నియోజకవర్గం నుంచి తాను పోటీ చేస్తున్న సందర్భంలో గెలిపించాల్సిన బాధ్యత ఉందని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎడపల్లి ఎంపీపీ కే శ్రీనివాస్, జెడ్పి ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య, ఎడపల్లి సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ శాఖ అధికారి ఆరుట్ల రాజేశ్వర్, ఎడపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు పోల మల్కారెడ్డి, సర్పంచులు పొల్ల భాస్కర్ రెడ్డి, విజయ్ కుమార్, బట్టు హన్మండ్లు, ఎంపీటీసీలు అరుగుల వనజ నాగరాజు, పద్మ ముత్తన్న, నాయుడు స్రవంతి, పోతన్న, మనీషారెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి రాజ నరసయ్య, మాజీ డైరెక్టర్ బోయిలక్ష్మణ్, ఎడపల్లి మండలాధ్యక్షులు శ్రీరామ్, బీఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాణిక్యాల సురేష్‌గౌడ్, ఎంపీడీవో గోపాలకృష్ణ, గ్రామపంచాయతీ పాలకవర్గం, ఆయా గ్రామాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఉద్యోగులకు భవనం అందజేత..

మండల కేంద్రంలో గల స్థానిక ఉద్యోగ సంఘం ఉపాధ్యాయులకు బోధన్ ఎమ్మెల్యే ఎండి షకిల్ ఆమేర్ క్రితంలో నిర్మించిన గృహ నిర్మాణ శాఖ కార్యాలయ భవనాన్ని తాత్కాలికంగా ఉద్యోగులు వాడుకోవాలని వారికి ఆయన హామీ ఇచ్చారు. తప్పకుండా స్థానిక ఉపాధ్యాయ సంఘ భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని ఆయన ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎమ్మెల్యే ఎండి షకిల్ అన్నయ్యను శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే ఎండి షకిల్ ఆమేర్‌ను కలిసిన వారిలో స్థానిక ఉద్యోగుల సంఘం ఎడపల్లి అధ్యక్షులు రాజలింగం, ప్రధాన కార్యదర్శి కిషోర్‌కుమార్, కోశాధికారి సత్యనారాయణ, మెర్సి గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కుటుంబాల్లో సంతోషం ఉండాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మున్సిపల్ కార్మికులు దేవుడు అంటూ వారితో కలిసి భోజనం చేయడం కాదని, వారి కుటుంబాలు సంతోషంగా ఉండేటట్టు చూసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. శనివారం మున్సిపల్ కార్మికులు ఏఐటీయూసీ మున్సిపల్ స్టాఫ్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇంద్ర పార్క్‌లో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రం నుండి 100 మంది కార్మికులు వెళ్లిన వాహనాలను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను దేవుళ్ళతో పోలుస్తూ వారికి శ్రమ దోపిడీకి గురిచేస్తూ, పనికి తగ్గ వేతనం చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. 11వ పిఆర్సిలోనే కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకారమే 19,600 సానిటేషన్ కార్మికులకు రావాల్సి ఉంటే 15,600 చెల్లిస్తూ ప్రభుత్వమే కార్మికుల శ్రమను, ఆర్థికంగా దోపిడీ చేసిందన్నారు. ఈ సంవత్సరం జులై ఒకటో తారీకు నుంచి 12వ పిఆర్సి అమల్లోకి రావాల్సి ఉంటే ఈ నెలలో కమిటీని వేసి ఆరు నెలలలోపు రిపోర్ట్ ఇవ్వమని టైం ఇచ్చి ఐదు శాతం ఐఆర్ పెంచుతున్నామని ప్రకటించడం సిగ్గుచేటని అన్నారు. 15 శాతం ఐఆర్‌ను ప్రకటించి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కార్యక్రమంలో



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఓమయ్య

యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింగరావు, కండ్లకోయ గంగాధర్, ఇమ్రాన్ అలీ, కిషోర్, స్వామి, సుజాత, సావిత్రి, బాబురావు, నరసయ్య కార్మికులు తదితరులు బయలుదేరారు.

మినీ లేదర్ పార్క్‌ను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గ కేంద్రంలోని మినీ లేదర్ పార్క్‌ను కాంగ్రెస్ నాయకులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్ మాట్లాడుతూ.. 2003లో అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే కృషితో ఆర్మూర్ కేంద్రంగా మినీ లేదర్ పార్క్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారని, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా పలు దఫాలుగా నిధులు మంజూరు చేసిన స్థానిక ఎమ్మెల్యే ఇతర పార్టీ వారు ఉండటంతో వారిలో సమన్వయ లోపంతో లేదర్ పార్క్ పురోగతి సాధించటంలో విఫలమైందని, కానీ ఇప్పుడు స్వరాష్ట్ర పాలనలో కూడా స్థానిక ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ఎంపీ అరవింద్ అలసత్వం, చిత్తశుద్ధి లేమితో లేదర్ పార్కుకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసి ఉపాధి కల్పించటంలో విఫలం అయ్యారని అన్నారు. రాజకీయ లబ్ది కోసం ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకంలో పెట్టిన శ్రద్ధలో కొంచెం అయిన లేదర్ పార్కుకు నిధుల తేవటంలో పెడితె వందల మంది దళితులు ఇప్పటికే చెన్నై వెళ్లి శిక్షణ పొందిన వారికి స్వయంగా ఉపాధి దొరికేదని, వారి వయస్సు పెరుగుతుంది కానీ, వారు పొందిన శిక్షణ ఉపయోగ పడక వారు రోడ్లపై పని చేస్తున్నారని, అదే విధంగా లేదర్ పార్కును పూర్తిస్థాయిలో వాడకంలోకి తెస్తే పరోక్షంగా వేల మందికి ఉపాధి దొరికేదని వివరించారు. నిధులు కేటాయిస్తే పార్కులో ప్లేయింగ్ యూనిట్, రాహెడ్ గౌడన్, రామెటీరియల్ యూనిట్, శిక్షణ కేంద్రం, పరిపాలన భవనం, అందులో పనిచేసే వారికి ఇళ్ళు, ఆరోగ్య కేంద్రం, పాఠశాల, విద్యుత్ సబ్ స్టేషన్ వంటి సదుపాయాలు కలుగుతాయని, ఇప్పటికైనా చిత్తశుద్ధితో లెదర్ పార్కుకు నిధులు కేటాయించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మీర్ మాజీద్, జిమ్మి రవి, అజ్జు, ఫాయీమ్, మీసాల రవి, అబ్దుల్ బారి, మెహబూబ్, శ్రీకాంత్, హబీబ్, ఉస్మాన్, పెద్ద పోశెట్టి, పాషా, ప్రసాద్, అభిమన్యు, మల్లీఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.


పార్క్‌ను సందర్శిస్తున్న నాయకులు

టీయూలో సమస్యల పరిష్కారం కోసం పోరాడుదాం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరు వెంకట్ ఆదేశాల మేరకు ఎన్.ఎస్.యు.ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరద బట్టు వేణురాజ్ సమక్షంలో ఎన్.ఎస్.యు.ఐ తెలంగాణ యూనివర్సిటీ నూతన కమిటీని ఎంపిక చేసి నియామకపత్రాలను అందజేశారు. నూతన తెలంగాణ యూనివర్సిటీ ఎన్.ఎస్.యు.ఐ కమిటీ అధ్యక్షుడిగా కొమిరే శ్రీశైలంను నియమించారు. ఈ సందర్భంగా వరదబట్టు వేణు రాజ్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో యూనివర్సిటీలోని సమస్యలపై పోరాడాలని, అలాగే రాష్ట్ర వ్యాప్త విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై పోరాడాలని నాయకులను సూచించారు. సమస్యల



నియామకపత్రాలను అందజేస్తున్న నాయకులు

పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు ఎన్.ఎస్.యు.ఐ విభాగాన్ని జిల్లా స్థాయిలో బలోపేతం చేయడంలో తమ వంతుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, త్వరలో జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆవశ్యకతను వివరించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల హామీలతో పాటు మేనిఫెస్టోను గ్రామగ్రామాన ఇంటింటికీ ప్రతి సామాన్య పౌరునికి తెలియజేసి కాంగ్రెస్ గెలుపునకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం యూనివర్సిటీ నుంచి కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన పలువురు విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపాధ్యక్షులు అభినయ్, మహేష్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, కార్యదర్శులు అనిల్ కుమార్, రాజేందర్, శ్రీకాంత్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మగ్గిడి పాఠశాల విద్యార్థులు


విద్యార్థులకు అభినందన

నవతెలంగాణ-ఆర్మూర్

రాష్ట్రస్థాయి అండర్ 14, అండర్ 17 టోర్నమెంట్‌కు మగ్గిడి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత శనివారం తెలిపారు. గత నెల వేల్పూర్ మండలంలోని పడగల్‌లో జరిగిన ఎస్జీఎఫ్ అండర్ 17, 14 బాలబాలికల జోనల్ వాలీబాల్ ఛాంపియన్షిప్‌లో అత్యున్నత ప్రతిభ కనబరిచి కామారెడ్డి, నిజామాబాద్ కంబైన్డ్ జిల్లా సెలక్షన్స్‌లో సెలెక్ట్ కబడ్డీ రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌కు ఎంపిక అయినట్టు తెలిపారు. అండర్ 14లో విజ్ఞత, రిషి ప్రియ, హిమ తేజ, సాయిచరణ్, అండర్ 17 లో నిషిత ఎంపికైనట్టు తెలిపారు. వీళ్ళందరూ రాబోయే రాష్ట్రస్థాయిలో అండర్ 17, 14 వారి వారి కేటగిరీలో పాల్గొంటారని తెలిపారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత, పాఠశాల ఉపాధ్యాయ బృందం పీఈటి మధు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు హైజీన్ కిట్స్ అందజేత



నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం ప్రభుత్వ బాలికల పాఠశాల కస్బాగల్లీలో విద్యార్థులకు హైజీన్ కిట్స్ అందజేసినట్టు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 2500 హెల్త్ హైజీన్ కిట్స్ అందజేశారు. ప్రతి విద్యార్థిని కూడా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, చిన్నప్పటినుంచి సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, సమాజానికి తోచిన సహాయం చెయ్యాలని తెలిపారు. నిజామాబాద్ డివిజన్ చైర్మన్ డాక్టర్ శ్రీశైలం పిల్లల వైద్యులు విద్యార్థులకు ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. ప్రతిరోజు పరిశుభ్రంగా ఉండాలని మన ఆరోగ్యం మన చేతిలో ఉందని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్ మాట్లాడుతూ.. రెడ్ క్రాస్ ఏ విధంగా ప్రారంభమైందో రెడ్‌క్రాస్ సేవలను గురించి తెలుపుతూ 'మీ అన్నయ్యలు నాన్న'లతో రక్తదానాన్ని చేయించాలని సూచించారు. జిల్లా కోశాధికారి కరిపే రవీందర్, నిజామాబాద్ అర్బన్ చైర్మన్ నరాల సుధాకర్, డివిజన్ వైస్ చైర్మన్ లక్ష్మి నారాయణ, పాఠశాల యాజమాన్యం జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పోతంగల్‌లో వాహనాలు తనిఖీ


వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రం నుంచి మహారాష్ట్ర కూతవేటు దూరంలో ఉండడం వల్ల వాహన రాకపోకలు ఎక్కువగా సాగే విషయం తెలిసిందే. అయితే కోటగిరి, పొతంగల్ ఉమ్మడి మండలాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ తన సిబ్బందితో కలిసి నిత్యం వాహనాలను తనిఖీ చేస్తున్నారు.

ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే లక్ష విరాళం

నవతెలంగాణ-బోధన్

మండలంలోని పెగాడపల్లి గ్రామంలో శ్రీ మహాలక్ష్మి మందిర్ నిర్మాణం చేపడుతున్న సందర్భంగా శనివారం బోధన్ శాసనసభ్యులు షకీల్ అమీర్ మహాలక్ష్మి ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండారం శంకర్, సొసైటీ చైర్మన్ రాజరెడ్డి, ఆలయ కమిటీ మందిర్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు సంజీవ్, రవి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు

నవతెలంగాణ-బోధన్

గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ శనివారం నిధులు మంజూరి చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. బోధన్ నియోజకవర్గంలోని బోధన్ మండలంలోని 11 గ్రామాలకు రూ.65 లక్షలు, సాలూర మండలంలోని 5 గ్రామాలకు రూ.30 లక్షలు, నవీపేట్ మండలంలోని 15 గ్రామాలకు రూ.90 లక్షలు, ఎడపల్లి మండలంలోని 3 గ్రామాలకు రూ.50 లక్షలు, రెంజల్ మండలంలోని 10 గ్రామాలకు రూ.60 లక్షలు మంజూరి చేసినట్లు ఎమ్మెల్యే ఒక ప్రకటనలో వెల్లడించారు.

కుట్టు మిషన్లు పంపిణీ

నవతెలంగాణ నిజామాబాద్

రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ తరపున ఎన్ఏసీ భవన్‌లో మైనారిటీ మహిళలకు కుట్టుమిషన్లను అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ నీతూ కిరణ్, రెడ్‌కో మాజీ చైర్మన్ ఎస్ఏ అలీం, జిల్లా మజ్లిస్ షకీల్ అహ్మద్ ఫాజిల్, కార్పొరేటర్ కబీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల దర్యాప్తుపై పోలీసులకు అవగాహన

నవతెలంగాణ-బోధన్

రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వైజయంతి, డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మినర్సయ్య ఆదేశాల మేరకు శనివారం బోధన్ కోర్టు ప్రాంగణంలో నేరాల దర్యాప్తు విధానంపై అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిదిరాల రాణి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ పల్నాటి సమ్మయ్య కోర్టు విధులు నిర్వహించే పోలీసు కానిస్టేబుల్‌లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్నాటి సమయ్య మాట్లాడుతూ పోలీసు సిబ్బంది కోర్టు కేసుల విచారణలో నేరాల దర్యాప్తును పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. దాంతో బాధితులకు తక్షణ న్యాయ సహాయం అందే అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో బోధన్ ఎక్సైజ్ ఎస్ఐ బాలయ్య, సిఐ రూప్‌సింగ్, ఎస్ఐ బాల్‌సింగ్, ఎస్ఐ శ్రీనివాస్, కోర్టు పిసిలు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న ఆర్టీసీ డిపో నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తమకు రావలసిన బకాయిలను చెల్లించాలని శనివారం పట్టణ టిఎస్ ఆర్‌టిసి యూనియన్ నాయకులు ఇంద్ర పార్క్ వద్ద మహాధర్నాలో పాల్గొన్నారు. డిపో అధ్యక్షులు రవిచందర్, డిసి గోపి, గోవర్ధన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమకు రావలసిన 2013 బాండ్ డబ్బులు, రెండు పీఆర్సీలు 2017, 2021 అండ్ 173 డీఏ ఏరియర్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వం చొరవ చేసుకుని ఇప్పించాలని ధర్నాను నిర్వహించారు. ఈ కార్యక్రమం జేఏసీ నాయకులు కె.రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సుమలత, సుజాత, లత తదితరులు హాజరైనారు.

డాక్టర్ బీ.ఎన్.రావు ఫౌండేషన్ వాటర్ ప్లాంట్ అందజేత


మాట్లాడుతున్న జెడ్పీచైర్మెన్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

డాక్టర్ బీ.ఎన్.రావు ఫౌండేషన్ వారు జెడ్పి కార్యాలయానికి లక్ష విలువ చేసే ఆర్వో ప్లాంట్‌ను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా శనివారం జెడ్పి చైర్మన్ దాదన్నగారి విట్టల్‌రావు, బీ.ఎన్.రావు, జెడ్పి సీఈఓ గోవింద్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం జెడ్పి కార్యాలయంలో వారిని సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ సుందర వరదరాజన్, విద్యుత్ శాఖ ఎస్ఈ రవీందర్, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ రాజేంద్రప్రసాద్ జెడ్పీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్నివీర్ జవాన్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-మద్నూర్



జవాన్‌ను సన్మానిస్తున్న బిఆర్ఎస్ సెల్ అధ్యక్షులు

మద్నూర్ మండలంలోని దన్నూర్ గ్రామానికి చెందిన దేవ్ కత్తే నవీన్ కుమార్ ఆర్మీ అగ్ని వీర్ జవాన్ గా ఎంపిక కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అగ్ని వీర్ జవాన్‌గా ఎంపికైన తొలిసారిగా శనివారం గ్రామానికి రావడంతో ఎంపీటీసీ సభ్యులు యాదవ్ రావు పటేల్ బి ఆర్ ఎస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు దేవిదాస్పటల్ ఆర్మీ జవాన్ కు ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ గ్రామం నుండి ఆర్మీలో మొదటి జవాన్ గా ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో శివాజీ అడ్వకేట్ హనుమంతరావు దేవకత్తే శివాజీ వెంకట్రావు గజానంద్ సంతోష్ గణేష్ అభి తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-రామారెడ్డి



సభకు తరలి వెళ్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలు

కామారెడ్డి లో నిర్వహించిన కేటీఆర్ సభకు శనివారం మండలం నుండి బి ఆర్ ఎస్ శ్రేణులు తరలి వెళ్లాయి. మద్దికుంట, అన్నారం, రెడ్డి పెట్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెదదెత్తున తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో ఎంపీపీ దశరథ్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రామ్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షులు నారాయణరెడ్డి, బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, ఆయా గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

పారితోషికం పేరుతో వెట్టిచాకిరీ

- కనీస వేతనం అమలు చేయాలని ఆశాల రాస్తారోకో

నవతెలంగాణ-బిచ్కుంద/గాంధారి/కామారెడ్డి

ఆశా కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వ కుండా పారితోషకం పేరుతో తక్కువ వేతనా లు ఇస్తూ వారితో వెట్టిచాకిరి చేయించుకుం టున్నారని సీఐటీయూ నాయకులు సురేశ్ గొండ మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యా ప్తంగా గత కొన్ని రోజులుగా తమ న్యాయ మైన డిమాండ్లను నెరవేర్చాలని ఆశా కార్యక ర్తలు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో బిచ్కుంద మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట బిచ్కుంద, బాన్సువాడ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. సీఐటీయూ నాయకులు సురేష్ కొండ మాట్లాడుతూ కరోనా సమ యంలో ఫ్రంట్ లైన్ వారియర్స్ అని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పి ఇప్పుడు కనీసం ఆశ కార్యకర్తలు సమ్మె చేస్తున్నా పట్టించుకోవడం లేదని ప్రభుత్వం మొండి వైఖరి నిదర్శమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశ కార్యకర్తలు జేఏసీ నాయ కులతో చర్చించి న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్డుపై బైఠాయించడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయి రాకపో కలు స్తంభించాయి, పోలీసులు చేరుకొని అక్క డినుండి సిటీ నాయకులను ఆశా కార్యకర్త లను పంపించి వేశారు అనంతరం అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి ఆశా కార్య కర్తలు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్య క్రమంలో ఆశా కార్యకర్తలు అనిత, శోభ, లక్ష్మి, అరుణ, సుమలత, విజయ, శ్యామల, శాంత, కమల, ఈశ్వరి, మంజుల, రేణుక, ఆయా గ్రామాల ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధారి... గాంధారి మండల కేంద్రంలో ఆశ వర్కర్ల రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మోతీరాం నాయక్ మాట్లాడుతూ ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్‌లయిన ప్రతినెలా ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి



గాంధారిలో...

ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 13 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. పక్క రాష్ట్రాల కంటే ఎక్కువని ఇస్తున్నామని అబద్దాలు మాట్లాడుతున్నారని, 7000 జీతాలతో వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. వెంటనే చర్చలు జరిపి ఆశాల డిమాండ్‌లు పరిష్కరించకుంటే.. కేసీఆర్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రకాష్, రాములు ఆశ వర్కర్ నాయకులు గంగామణి, మణెమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి... కేటీఆర్ వస్తున్నాడు అనే సాకుతో పోలీసులు ఓవరాక్షన్ చేస్తూ ఆశా వర్కర్లు గత 13రోజుల నుంచి శాంతియుతంగా రాజ్యాంగబద్ధంగా సమ్మె చేస్తూ ఉంటే టెంట్లో కూర్చున్న ఆశ వర్కర్లను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం పోలీసుల ఓవరాక్షన్ కు నిదర్శనం అని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మండిపడ్డారు. మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించడం ఆశ వర్కర్లకు తోసి వేయడం వేయడం వలన అనేకమందికి దెబ్బలు తగిలాయని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. అక్రమ అరెస్టులను సిఐటియు తరపున ఖండిస్తున్నామని, అరెస్ట్ అయిన వారిలో జిల్లా అధ్యక్షురాలు ఇంద్ర, మండల



బిచ్కుందలో ఆశాల రాస్తారోకో...

అధ్యక్షురాలు మమత, కామరెడ్డి టౌన్ అధ్యక్షురాలు పద్మ, సంగీత, రాజేశ్వరి, సుమారు వంద మందిని అరెస్ట్ చేసి వీరిని రామ రెడ్డి పోలీస్ స్టేషన్ లో, దేవిపల్లి పోలీస్ స్టేషన్లో, కామారెడ్డి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్టు తెలిపారు.



కామారెడ్డిలో... ఆశాలను అరెస్టు చేస్తున్న పోలీసులు

బతుకమ్మ పండుగతో
ఆడపడుచులకు ఆనందం

- పలు చోట్ల చీరల పంపిణీలో ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-మద్నూర్/మాచారెడ్డి



బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్

ఆడపడుచులకు అన్ని పండుగల కంటే ఆనందాన్ని కలిగించేది పండుగ బతుకమ్మ అని పలువురు ప్రజాప్రతినిధులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల బతుకమ్మ చీరల పంపిణీ శనివారం చేపట్టారు.

డోంగ్లి మండలంలోని మదన్ హిప్పర్గలో గ్రామ సర్పంచ్ రాజకుమార్ పటేల్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో చీరలను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అంటే మహిళలకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ కోసం మహిళలకు చీరలు పంపిణీ చేయడం సంతోషకరమని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి సతీష్, అంగన్వాడీ టీచర్ మంగ్లీ, మాజీ సర్పంచ్ విట్టల్ రావు, పంచాయతీ వార్డు సభ్యులు గ్రావమాచారెడ్డి

పాల్వంచ మండలం లోని ఫరీద్‌పేట్ గ్రామంలో శనివారం బతుకమ్మ చీరల పంపిణీ రేషన్ షాపుల యందు సర్పంచ్ భాగ్యమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రతి బతుకమ్మ పండుగకు పంపిణీ చేసే విధంగా ఈ సంవత్సరం కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగకు చీరల పంపిణీ ప్రారంభించిందని తెలిపారు. ు పెద్దలు మహిళలు పాల్గొన్నారు

పంటలు భద్రపరిచేందుకు గోదాం

- గోదాం నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండలంలోని సీతారాంపల్లి గ్రామంలో పెద్దకొడప్గల్ రైతు సహకార సంఘం ద్వారా 20 లక్షల నిధులు కేటాయించి 250 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి సహకార సంఘం అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు సంగారెడ్డి భూమి పూజ చేసే పనులను ప్రారంభించారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని, విత్తనాలను, ఎరువులను భద్రపరిచేందుకు సొసైటీల ద్వారా నిధులు కేటాయించి గోదాముల నిర్మాణం చేపడుతున్నామని అహర్నిశలు కష్టపడి పండించిన ధాన్యాన్ని గోదాంలో భద్రపరచుకోవడం వలన రైతులకు నష్టాల నుండి కాపాడి లాభాలు పొందేందుకు తోడ్పడుతుంది అన్నారు. సొసైటీ పరిధిలోని రైతులు సహకరించి సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా అధ్యక్షులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీహరి రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, భీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటరావు దేశాయ్, సర్పంచ్ గంగారెడ్డి, ఎంపిటిసి చంద్రకళ నారాయణరెడ్డి, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు సిద్ధిరంపటేల్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పలు గ్రామాల లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా శనివారం మండల పరిషత్ కార్యక్రమ మందిరంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా చండేగాం, నాగల్ గావ్ , చిన్న ఎడ్గి, మాదాపూర్, బిజ్జల్‌వాడి, దోస్పల్లి, మహమ్మదాబాద్, గ్రామాల లబ్ది దారులకు మంజూరైన ఒక లక్ష నూటపదహారు రూపాయల చెక్కులను విండోచైర్మేన్ శివానంద్, వైస్‌ఎంపిపి ఉమాకాంత్, సర్పంచులు దినేష్, కపిల్ పటేల్ , సాయులు, నాయకులు నీలుపటేల్, దాదరావ్ పటేల్, వెంకట్ రావ్ పటేల్, శివాజీ పటేల్, తదితరులు లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా విండో చైర్మన్ శివానంద్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ పేదలకు ఆర్థిక భరోసా కలిగించిందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పిట్లంలో సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం



సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభిస్తున్న నాయకులు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సెంట్రల్ లైటింగ్ పనులను శనివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వాసవి రమేష్, జడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల స్థానిక ఎమ్మెల్యే హన్మంత్ షిండే మండలంలో పర్యటించి 12 కొట్ల రూపాయల వ్యయముతో చేపట్టనున్న సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారని అందులో భాగంగా పనులను ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి , సాయి రెడ్డి , శపథం రెడ్డి , నర్సాగౌడ్ , జగదీష్ , కరీం , గూడాల నవీన్ , అంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నాయకులపై పోలీసుల పిడిగుద్దులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రజాప్రతినిధులు ఉన్నారా రౌడీలు ఉన్నారా అని బీఎల్‌టియు రాష్ట్ర అధ్యక్షులు సిరిగాద సిద్ధిరములు ప్రశ్నించారు. కామారెడ్డిలో మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో బీడీ కార్మికుల సమస్యలపై విన్నవించేందుకు ప్రయత్నం చేస్తే బిఎల్ టీయూ నాయకులు యం,అంజనేయులుపై, వడ్ల సాయికృష్ణపై పోలీసులు, బీఆర్ఎస్ నాయకులు స్థానిక డీఎస్పీ సైతం పిడిగుద్దులు గుద్దారని ఆరోపించారు. వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్‌తో గ్రామం అభివృద్ధి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులను సర్పంచ్ తిరుమల్‌రెడ్డి శనివారం నాడు కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలన విధానం సౌభాల్యం కోసం నూతన మండలాలు ఏర్పాటు చేయడం వల్ల బిచ్కుంద మండలంలో ఉన్న పెద్ద కొడపగల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మండల కేంద్రం ఏర్పడినప్పటి నుండి మండల కేంద్రంలో దాదాపు అంతర్గత రోడ్లు మురికి కాలువలు దాదాపు 100 శాతం పూర్తి చేశామని, అలాగే మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సెంట్రల్ లైటింగ్, రోడ్డు వెడల్పు పనుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3 కోట్ల 50 లక్షలు మంజరు కోసం కృషి చేసిన జుక్కల్ నియోజకవర్గ శాసన సభ్యులు హన్మంత్ షిండేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండల ఫోరం అధ్యక్షుడు తిర్మల్ రెడ్డి, ఉప సర్పంచ్ విట్టల్, పార్టీ నాయకులు హన్మంత్ రెడ్డి,పుండలిక్ నాయక్,గోపాల్ ,తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం ఎవరు వండాలి..?

- కండ్లకు గంతలతో మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

నవతెలంగాణ-జుక్కల్



కండ్లకు గంతలతో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

తాము సమ్మెలో ఉన్నా.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం అల్పహారం పథకం ప్రారంభించిందని, చేసిన వంటకు బిల్లులు చెల్లించకుండా కొత్త కొత్త మెనూ తీసుకొస్తున్నారని.. వీటికి బిల్లులు ఎలా చెల్లిస్తారని మధ్యాహ్న భోజన కార్మికులు ప్రశ్నించారు. సమ్మెలో భాగంగా శనివారం మండల కేంద్రంలో కండ్లకు నల్లగంతలు కట్టుకొని మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మిక సంఘం (సీఐటీయూ) మండల అధ్యక్షుడు నర్సింలు మాట్లాడుతూ నిత్యం విద్యార్థులకు వంటలు వండి వేడివేడిగా రుచికరంగా వండి పెట్టే కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాత బకాయిలు వెంటనే విడుదల చేయాలని, కార్మికులకు కనీస వేతన అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాము సమ్మెలో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం ఆదరాబాధరగా అల్పాహారం పథకం ప్రారంభించిందని, దానిని ఎవరు వండాలని ప్రశ్నించారు. కార్మికులకు కనీస వేతనమ అమలు చేసి పాత బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అధికారుల తీరు.. షరామామూలే

- లేట్‌గా రావడంతో ఆలస్యంగా ప్రారంభమైన సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-బాల్కొండ

ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల పరిధిలోని గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మొదలైన అంశాలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం శనివారం సాదాసీదాగా సాగింది. ఈ మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు సమయానికి హాజరు కావడం లేదని, గత మండల సర్వసభ్య సమావేశంలో చెప్పినా స్పందన కరువైందని ఎంపీపీ లావణ్య, అసహనం వ్యక్తం చేశారు. ఇదివరకే వచ్చే మండల సర్వసభ్య సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఆదేశించిన... అయినా అధికారులు సమయపాలన పాటించడం లేదని అసహనం వ్యక్తం చేశారు.

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లావణ్యా అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. మండల సభ ఉదయం 10:30 గంటలకు నిర్వహించాల్సి ఉండగా కొందరు అధికారులు ఆలస్యంగా రావడంతో 11:50 గంటలకు సభ ప్రారంభమైంది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగింది. ముఖ్యంగా సమావేశంలో తహసీల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ రేషన్ షాపులలో ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారనే వదంతులు వ్యాపించాయని అవి ప్లాస్టిక్ బియ్యం కాదని ప్రభుత్వం న్యూట్రీషియన్,పోషక పదార్థం కలిపినట్టు తెలిపారు.

ఎంఈఓ రాజేశ్వర్ మాట్లాడుతూ మన ఊరు మన బండి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని నాగపూర్, జలాల్ పూర్, బోదెపల్లి గ్రామాల్లో పాఠశాలల పనులు పూర్తయ్యాయని తెలిపారు. పలుశాఖల పనితీరును అధికారులు వివరించారు.

అనంతరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న పిఆర్టియు మండల అధ్యక్షుడు శ్రీనివాస్, క్రీడాకారులకు మంచి ప్రోత్సాహం అందిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు రాజ్ కుమార్ ను ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ సంతోష్ కుమార్,తహసిల్దార్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ నవీన్, ఎంఈవో రాజేశ్వర్, విద్యుత్ శాఖ శ్రీనివాస్, ఎంపీటీసిలు, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్, ఏఈఓ నీహారిక, వివిధ గ్రామాల సర్పంచులు,నోముల రవి, బూస సునీత, చిన్నయ్య, ఏపీవో ఇందిరా, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

చేప పిల్లల విడుదల



చేప పిల్లలను చెరువులో విడుదల చేస్తున్న ముదిరాజ్ అధ్యక్షులు రెడ్డి రాజు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పెద్ద చెరువులో ఈరోజు గాంధారి మండల ముదిరాజ్ అధ్యక్షులు రెడ్డిరాజు ఆధ్వర్యంలో చేప పిల్లలను విడుదల చేశారు. కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బాలయ్య , గ్రామ ఉపాధ్యక్షుడు వేల్పుల నర్సింలు పోషబోయిన కసిరాం, వేల్పుల నారాయణ, శరభయ్య, గణేష్, రాములు, కిషన్, తిమ్మాపూర్ రవి, సాయిలు, తిప్పారం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-మద్నూర్

డోంగ్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో శనివారం నాడు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డోంగ్లి సింగిల్ విండో చైర్మన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ రామ్ పటేల్ మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేద కుటుంబాలకు వరం లాంటిదని తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఏనా బోరా, మల్లాపూర్, తదితర గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన చెక్కులు అందజేశారు.

బీఆర్ఎస్‌తోనే సొంతింటికల సాకారం

నవతెలంగాణ-పెద్దకొడప్ గల్

బీఆర్ఎస్ పార్టీతోనే సొంతింటి కల సాకారం అవుతుందని ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలో పలువురుకి మంజూరైన గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీలను శనివారం ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షలు ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సాయంగా అందజేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.60 నుంచి రూ.70 వేలు మాత్రమే ఇచ్చే వారని, దాంట్లో ఏఈలకు, ప్రైవేటుకారులకు పోను మిగతావి వచ్చేది కూడా కష్టంగా ఉండేదని ఆరోపించారు. బేసిమెంట్‌కు రూ.లక్ష, స్లాబ్‌కు రూ.లక్ష, ప్లాస్టరింగ్‌కు రూ.లక్ష చొప్పున రూ.3 లక్షలు నేరుగా లబ్ధిదారులైన మహిళల ఖాతాల్లో తమ ప్రభుత్వం వేస్తుందని వివరించారు. గృహలక్ష్మి కోసం నాయకులకు, అధికారులకు నయాపైసా లంచం ఇవ్వద్దని, ఎవరైనా అడిగితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుమల్ రెడ్డి,సొసైటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, ఉపసర్పంచ్ కొండ విట్టల్, బిఆర్ఎస్ కార్యకర్తలు బౌసింగ్, మమ్మద్,లబ్ధిదారులువిట్టల్ గౌడ్, అయ్యర్ దత్తు,తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ పది ఇంటర్ ప్రవేశాలకు చివరి అవకాశం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



పెద్ద కొడపగల్ మండల్ ఈ విద్యా సంవత్సరం ఓపెన్ పది ఇంటర్లలో ప్రవేశాలకు ఈ నెల 13 వరకు చివరి అవకాశాన్ని అపరాధ రుసముతో పొడిగించి నట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓపెన్ స్టడీ సెంటర్ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి నుండి కేవలం ఆరు నెలలోనే పది ఇంటర్‌లను పూర్తిచేసుకొనే అవకాశాన్ని విద్యార్థులు వినియోగించు కోవాలని కోరారు. ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలో చదువులో వెనుకబడిన మధ్యలో బడి మానేసిన 14 సంవత్సరాల వయస్సు నిండిన బాల బాలికలను ఆ గ్రామంలోని పెద్దలు యువత గుర్తించి ఓపెన్‌లో చేర్చే విధంగా కృషి చేయాలని కోరారు. పది పాసైన వారు నేరుగా ఇంటర్‌లో చేరొచ్చని తెలిపారు. వివరాలకు 9866343898కు సంప్రదించలాని కోరారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ



విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్‌లను అందజేస్తున్న అధికారులు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పెద్దఎడ్గి గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్‌లను, క్రికెట్ కిట్‌ను శనివారం అందజేశారు. అదే విధంగా ఇటీవల ప్రధాన ఉపాధ్యాయునిగా పదవి బాధ్యతలు చెపట్టిన తిరుపతిరావ్‌ను సర్పంచ్ అస్పత్ వార్ వినోద్ , గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు విఠల్ పటేల్ , గంగారాం, ఉపాధ్యాయులు విజయ్, భీమ్రావ్, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సఫాయి కార్మికులకు సేఫ్టీ సమన్లు పంపిణీ

నవతెలంగాణ-జుక్కల్



కార్మికులకు సేఫ్టీ సమన్లు పంపిణీ

మండలంలోని సఫాయి కార్మికులకు, ఇళ్లు కూలీన నిరుపేదలకు ముసలివాళ్లకు దుప్పట్లు, కార్పేట్లు, సఫాయి కార్మికులకు బూట్లు, గ్లౌస్‌లు, మండల రెడ్ క్రాస్ చైర్మేన్ దొంగ్రే ఉమాకాంత్ ఆధ్వర్యంలో బస్వాపూర్ సర్పంచ్ రవిపటేల్‌తో కలిసి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల రెడ్ క్రాస్ చైర్మన్ ఉమాకాంత్ మాట్లాడుతూ మండలంలో ప్రజలకు సమస్యలుంటే రెడ్ క్రాస్ వారు వెంట ఉండి వారికి తమవంతుగా సమాజిక సేవలో భాగంగా సేవలు సపర్యాలు చేస్తామని, ఉడుత భక్తిగా ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలలో పాలుపంచుకుని వెన్నంటి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు శివరాజ్ దేశాయి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగల యుద్ధభేరి కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-గాంధారి

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నవంబర్ 23న ఇందిరా పార్క్ వద్ద మాదిగల యుద్ధభేరి బహిరంగ సభ కరపత్రాలను కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ సింగం కాశీరాం ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాశీరాం మాట్లాడుతూ సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయపరమైన వాటాకై పోరాటానికి మాదిగలు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోతంగల్ సాయిలు, జివాడి గ్రామ అధ్యక్షుడు భాస్కర్, పోతంగల్ గ్రామ అధ్యక్షుడు రాములు,చిన్న పోతాంగల్ అధ్యక్షులు నవీన్, మాధ అధ్యక్షుడు పవన్, బ్రాహ్మణపల్లి అధ్యక్షుడు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

మాలల ఐక్యవేదిక కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని జువ్వాడి గ్రామంలో మాలల ఐక్య వేదిక గ్రామ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యామ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం నిర్వహించి గ్రామ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా పోతరాజు సంతోష్, ఉపాధ్యక్షుడిగా గుర్రం మోహన్, కార్యదర్శిగా మోస్ర సాయిలు ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన కానిస్టేబుళ్లను సన్మానం

నవతెలంగాణ-ముప్కాల్



కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన యువకులను ముప్కాల్ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం సాయంత్రం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపికైన యువకులను అభినందించారు. రానున్న రోజుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముప్కాల్ బీజేపీ అధ్యక్షులు గడ్డం సంతోష్ రెడ్డి, ముస్కు నర్సయ్య, మ్యాక నర్సయ్య, చిల్క దినేష్, పల్లికొండ గోపీనాథ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
ఆదివారం | అక్టోబర్ 08, 2023 | www.navatelangana.com

రాహుల్ గాంధీ మార్ఫింగ్ ఫోటోలపై నిరసన

నవతెలంగాణ-బాల్కొండ



బీజేపీ తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని రావణ్‌గా చిత్రీకరించి మార్ఫింగ్ ఫోటోలు పోస్ట్ చేసి, వివాదాస్పద అంశాలకు తెరలేపారని దీనికి నిరసనగా శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాల్కొండ మండల కేంద్రంలో వన్నెల్ బి ఎక్స్‌రోడ్డు వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ గౌడ్, యునుస్, కపిల్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూంలతో కల సఫలం

ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్‌రూంలతో నిరుపేదల ఇండ్ల కల సఫలమైందని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఇందల్‌వాయి గ్రామంలో పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తయిన 48 డబుల్ బెడ్ రూమ్‌లను లక్కీ డ్రా ద్వారా లాబ్దిదారులకు అందజేశారు. ఇండ్లు రానివారికి ఎన్నికలు ముగిసిన తర్వాత గృహ నిర్మాణానికి రూ.5లక్షలు అందజేస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు మండలంలోని పలు గ్రామాలకు మంజూరైన కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్, యువ నాయకులు ఒలింపిక్ జిల్లా ఉపాధ్యక్షులు, జడ్పీటీసి బాజిరెడ్డి జగన్ మోహన్, ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, జడ్పీటీసి సుమన రవిరెడ్డి, వైస్ ఎంపీపీ బుసాని అంజయ్య, ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, చింతల దాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిలివేరి దాస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రఘునథన్ రాము, సర్పంచులు పాల్గొన్నారు.

నేడు సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు

సైనికుడి అంత్యక్రియలకు ఎమ్మెల్యే ఆర్థికసాయం

నవతెలంగాణ-బోధన్

సాలురా మండలం కుమ్మన్‌పల్లి గ్రామానికి చెందిన నీరడి గంగా ప్రసాద్ అనే ఆర్మీ సైనికుడు సిక్కిం రాష్ట్రంలో వచ్చిన వరదలకు సైనిక శిబిరం కొట్టుకుపోవడంతో అందులోని 23 మంది సైనికులు వరదల్లో గల్లంతయ్యారు. అందులో కుమ్మన్‌పల్లి గ్రామానికి చెందిన గంగ ప్రసాద్ సైతం గల్లంతు కావడంతో గత మూడు రోజులుగా గ్రామంలో విషాదఛాయలు అనుమకున్నాయి. సమాచారం తెలుసుకున్న బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ బాధిత కుటుంబాన్ని అదే రోజు ఫోన్‌లో పరామర్శించి విమాన టికెట్లు అందించి సిక్కింకు సాగనంపారు. అనంతరం శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. సైనికుడి అంత్యక్రియలకు తన వంతుగా 50వేల రూపాయలను అందిస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఇచ్చిన హామీకు అనుగుణంగా శనివారం బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వీఆర్ దేశాయి, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు బుద్దె రాజేశ్వర్, ఏఎంసీ వైస్ చైర్మన్ సాలూర షకీల్, బీఆర్ఎస్ సాలూరు మండల అధ్యక్షులు నర్సయ్య, తహసిల్దార్ మమత గ్రామానికి వెళ్లి సైనిక కుటుంబాన్ని పరామర్శించి 50 వేల రూపాయలు అంత్యక్రియలకు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కొర్వ గంగాధర్, బుజ్జన్న, ఎంపీటీసీలు ప్రభాకర్, వెంకట్‌రావు, మహీందర్‌రెడ్డి, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కుమ్మన్‌పల్లిలో అంత్యక్రియలు..

ఆదివారం ఉదయం ఆర్మీ జవాన్ గంగ ప్రసాద్ మృతదేహం ఆయన స్వగ్రామం కుమ్మన్‌పల్లికి చేరనుంది. సైనిక అధికారులు ప్రత్యేక వాహనంలో మృతదేహాన్ని తీసుకొస్తుండడంతో గ్రామస్తులు జాతీయ జెండాలతో భారీ బైక్ ర్యాలీని నిర్వహించడానికి సిద్ధమవుతున్నారు. అనంతరం గ్రామంలో సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు జరపడానికి సర్వం సిద్ధం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే బోధన్ అభివృద్ధికి కృషి

- చనిపోయిన సైనికుడి కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి

నవతెలంగాణ-బోధన్

బోధన్ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ నిర్వహించిన సర్వేల ప్రకారం తనకు అవకాశం వస్తుందని, కావున నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కాంగ్రెస్ బోధన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు కెప్టెన్ కరుణాకర్‌రెడ్డి అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని కరుణన్న యువసేన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ విడుదల చేసిన కాంగ్రెస్ 6 గ్యారంటీ కార్డును ఇంటింటికి ప్రచారం చేస్తూ వారి పేర్లు నమోదు చేస్తామని తెలిపారు. అలాగే తాను బోధన్ ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత బోధన్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేసే మేనిఫెస్టోతో పాటు, తాను ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ప్రభుత్వ సహకారంతో తాను ఏర్పాటు చేసే ప్రత్యేక మేనిఫెస్టోను బోధన్ నియోజకవర్గం అభివృద్ధికి అమలు చేస్తానని అన్నారు. సిక్కిం వరదల్లో మృతి చెందిన జవాన్ గంగ ప్రసాద్ మృతికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ప్రభుత్వం ఆ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని, అలాగే జవాన్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కరుణన్న యువసేన ఆధ్వర్యంలో జవాన్ కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామని పేర్కొన్నారు. నాయకులు శంకర్ నాయుడు, ఖాజా ఫయాజుద్దీన్, రాజేశ్వర్ పటేల్, వాగ్మారే ప్రకాష్, లొల్లి పరువయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని అంకాపూర్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ కుల సంఘాలు బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. భవానీ గంగపుత్ర సంఘం జిరాయత్‌నగర్ ఆర్మూర్, పద్మశాలి సంఘం తర్ప (పెర్కిట్), పద్మశాలి సంఘం తర్ప (మామిడిపల్లి), నాయి బ్రాహ్మణ సంఘం (పెర్కిట్), మాల సంఘం (జర్నలిస్ట్ కాలనీ, ఆర్మూర్), వెల్మల్ గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం, యాదవ సంఘం ముత్యంపల్లి, బంజారా సేవ సంఘం దత్తాపూర్, మెస్త్రి సంఘం ఆర్మూర్, శ్రీ లక్ష్మీ మహిళ సంఘాలు డొంకేశ్వర్, బిసి సంఘం గద్వాల్ క్యాంప్, ఎస్సి మాదిగ సంఘం దేగాం బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తూ ఏకగ్రీవ తీర్మానాలు చేశాయి. పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి సమక్షంలో ఆ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున గులాబీ పార్టీలో చేరారు.

ఏకగ్రీవ తీర్మానం చేసిన భవాని గంగాపుత్ర సంఘ సభ్యులు..

పట్టణంలోని జిరాయిత్‌నగర్ భవానీ గంగపుత్ర సంఘం సభ్యులు రాబోయే ఎన్నికలలో జీవన్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్నట్టు ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఖాందేశ్ శ్రీనివాస్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు చెల్లింపు

నవతెలంగాణ-ధర్పల్లి

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రకటించిన రుణమాఫీలో భాగంగా తమ సొసైటీకి చెందిన 85 మంది రైతులకు రుణమాఫీ వచ్చిందని, ఈ సందర్భంగా మొదటి విడత 15 మంది రైతులకు రుణమాఫీ అయినవారికి తిరిగి రుణాలు అందించినట్టు సొసైటీ చైర్మెన్ చెలిమెల మల్లికార్జున్ తెలిపారు. వీరికి శనివారం సహకార బ్యాంకు మేనేజర్ కాశీనాథ్, చైర్మెన్, కార్యదర్శి చేతులమీదుగా రుణాలు అందజేశారు. రైతులు, డైరెక్టర్లు మాలావత్ బాలు నాయక్, సభవత్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టం రక్షణకు
11న దేశవ్యాప్త ఆందోళనలు

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న బి.ప్రసాద్

అక్టోబర్ 11న గ్రామీణ ఉపాధి హామీ చట్టం కాపాడుకుందామనే నినాదంతో దేశవ్యాప్తంగా మండల కేంద్రాలలో జరుగుతున్న ఆందోళనలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ సమావేశాన్ని ఏశాల గంగాధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి పనిని తీసివేయాలని అనేక చర్యలను చేపట్టిందన్నారు. దేశవ్యాప్తంగా పనిచేస్తున్న 15 కోట్ల కుటుంబాలలోని జాబ్ కార్డుదారులకు నగదు రహిత చెల్లింపులు పేరుతో కూలీల బ్యాంకు ఎకౌంటు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ పని జాబ్ కార్డులను యాప్ ద్వారా అనుసంధానం చేయాలని రాష్ట్రాలకు డైరెక్షన్ ఇచ్చిందని చెప్పారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న వేతనాలు చెల్లింపును ఆన్లైన్ పేమెంట్ పేరుతో కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకున్నదని, ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించడమేనని తెలిపారు. బ్యాంక్ అకౌంటు లేని ఆదివాసి గిరిజన ప్రాంతాలు గ్రామీణ రిమోట్ ప్రాంతాలు లో ఉన్న పేదలు బ్యాంకులు అందుబాటులో లేకపోవడం వలన ఉపాధి జాబ్ కార్డు ఉన్నా కూడా పనికి దూరం అయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. పనిచేసిన కూలీలకు బ్యాంక్ ఎకౌంటు లేకపోవడం వలన వేతనాలు కేంద్ర ప్రభుత్వం వేయడం లేదని తెలిపారు. గత సంవత్సరం చేసిన పనికి నేటి వరకు కూడా కేంద్ర ప్రభుత్వం వేతనాలు చెల్లించలేదని విమర్శించారు. ఉపాధి పనికి వెళ్లినా ప్రభుత్వం డబ్బులు ఇవ్వదు అనే అభద్రతాభావంలోకి పేదలు వెళ్లారని తెలిపారు. కూలీలే తమంతట తాము ఉపాధి పనికి దూరమయ్యేటట్లుగా కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయని తెలిపారు. ఈ డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్‌రాములు, గోశం లక్ష్మి, శశికళ, జిల్లా ఉపాధ్యక్షురాలు నర్రా శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వరి, కళ, చంద్రకాంత్, లక్ష్మీనరసయ్య జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పశువుల తొట్టి నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని గుడి తండా పంచాయతీలో శనివారం పశువుల తొట్టి నిర్మాణానికి ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15వ ఫైనాన్స్ నిధుల నుండి మంజూరైన 2 లక్షలతో పశువుల తొట్టి నిర్మాణానికి పనులు చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభవత్ లత, సొసైటీ డైరెక్టర్ సభవత్ శ్రీనివాస్ నాయక్, తండా నాయక్ వసంత్‌రావు, దశరథ్ నాయక్, ఉపసర్పంచ్ ఎంజానాయక్, మోహన్ నాయక్, అరుగుల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ

ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ముదిరాజ్‌ల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని ముదిరాజ్ రాష్ట్ర నాయకులు కొప్పు రాజేందర్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 15శాతం ఉన్న ముదిరాజులకు అన్ని రాజకీయ పార్టీలు ప్రతి పార్టీ 20 ఎమ్మెల్యే సీట్లు మూడు పార్లమెంట్ సీట్లు కేటాయించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2009లో ఇచ్చిన జీవో నెంబర్ 15 సీరియల్ నంబర్ 1 యథావిధిగా సాగించాలని బిసి ఏ గ్రూపును అమలు చేయాలని జీవో నంబర్ 6 ద్వారా మత్స్య శాఖలో ముదిరాజులందరికీ కొత్త సభ్యత్వాలు కొత్త సొసైటీలు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

కానిస్టేబుల్‌కు ఎంపికైన వారికి సన్మానం

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన యువకులను మండల కేంద్రంలో శనివారం సన్మానించారు. ముప్కాల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు రాజేశ్వర్, సెక్రటరీ కట్ట మహేష్, ట్రెజ రర్ జక్కుల రాము, సభ్యులు స్టూడియో శ్రీను, సిద్ద రమేష్, చిల్క దినేష్, శంకర్ పటేల్, వీడీసీ అధ్యక్షులు విజయ్, గంగాధర్ పాల్గొన్నారు.

పండ్లు, స్వీట్లు పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా గ్రామంలోని శ్రీ రామాంజనేయ విద్యానికేతన్ పాఠశాలలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోయ సాంబశివరావు జన్మదిన వేడుకలను మండల ఉపాధ్యక్షులు క్యాతం యోగేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. బిజెపి మండ ల అధ్యక్షులు గోపికృష్ణ, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు బండారి రవి, బీజేవైఎం సన్నీ, అశోక్, అనిల్, రమేష్, బి.రమేష్ ఐటీ సెల్ శివకుమార్ పాల్గొన్నారు.

బోరుబావికి భూమిపూజ

నవతెలంగాణ-ముప్కాల్

మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఆదేశాలనుసారం శనివారం నల్లూర్ గ్రామంలో 'బృహత్ ప్రకృతి వనం'లో ఎంపీపీ నిధులతో బోర్ బావి పనులకు భూమిపూజ చేశారు. అదేవిధంగా జడ్పీటీసీ నిధులతో ఇదే గ్రామంలోని గంగాపుత్ర సంఘ భవనం వద్ద బోర్ బావికి భూమి పూజ చేశారు. ఎంపీపీ సామ పద్మ వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ నర్సారెడ్డి, సర్పంచ్ జక్కుల సుగుణ, ఉప సర్పంచ్ స్రవంతి నవీన్, ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు రఘునాథ్, భూమేశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:NIZAMABAD
ARB No. 153 of 2023

Between:
Kapil Chits (kakatiya) Pvt. Ltd., Nizamabad-3 Branch. ...Disputant
And
Thatipapala Sathish & Others ...Opponents

TO,
2. Rathnavath Murali, S/o. Seejan, Age: 32yrs., Occ: Sr Asst, O/o. Medical Superintendent Area Hospital, Dist Kamareddy, R/o. H. No: 4-1, Vill: Kamalapur, Mdl: Navipet, Dist: Nizamabad-503245. Cell No: 9703906816.
3. Jagiri Kiran Kumar, S/o. Chandra Mouli, Age: 34yrs, Occ: Trackman, O/o., South Central Railway, at Nizamabad, R/o. H. No: 3-145, Mdl: Navipet, Dist: Nizamabad-503245. Cell No: 9603604721.
...Opponent No. 2 & 3

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 01-11-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:NIZAMABAD
ARB No. 108 of 2023

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Bodhan Branch. ...Disputant
And
Neelam Kumara Swamy & Others ...Opponents

TO,
1. Neelam Kumara Swamy, S/o. Sailoo, Age: 36yrs, Occ; School Assisant (Maths) O/o: Z.P.H.S Vill: Budmi, Mdl: Banswada, Dist: Kamareddy, R/o. H. No: 1-4-355, Saraswathi Nagar, Mdl: Bodhan, Dist: Nizamabad-503185.
2. Perka Mayuri, W/o. Narsimlu Gondi, Age: 45yrs, Occ: S.A (English) O/o: Z.P.H.S Vill: Hanmajipet, Mdl: Banswada, Dist: Kamareddy, R/o. H.No; 4-39/75/1-1, Vill: Narsurullabad, Mdl: Birkur, Dist: Nizamabad-503321.
3. Nemali Sanjeev Kumar, S/o. Rajaiah, Age: 46yrs, Occ: S.G.T O/o: U.P.S Vill: Khandgam, Mdl: Bodhan, Dist: Nizamabad, R/o. H.No: 1-4-134, Saraswathi Nagar, Mdl: Bodhan, Dist: Nizamabad-503185.
...Opponent No. 1 to 3

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 01-11-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:NIZAMABAD
ARB No. 317 of 2022

Between:
Kapil Chits (Hyderabad) Pvt. Ltd., Kamareddy Branch. ...Disputant
And
Chiluka Narsimlu & Others ...Opponents

TO,
1. Chiluka Narsimulu, S/o. Balram, Age: 49yrs, Occ: Private Employee, R/o. H. No: 1-4-515/3/3/1, Panchamukhi Hanuman Colony, Dist: Kamareddy-503111.
2. Ponnakanti Raju, S/o. Pullaiah, Age: 44yrs., Occ: School Asst(English), O/o. Z.P.H.S Vill: Chukkapur, Mdl: Machareddy, Dist: Kamareddy, R/o. H. No: 1-4-598, Panchamukhi Hanuman Colony, Dist: Kamareddy-503111.
3. Teddu Hari Kishan, S/o. Rajaiah, Age: 45yrs, Occ: S.G.T O/o. Mandal Educational Officer M.P Machareddy, Dist: Kamareddy, R/o. H. No: 3-54, Vill: Gudem, Mdl: Bhavanipet, Dist: Kamareddy-503111.
4. Chiluka Satyanarayana, S/o. Balram, Age: 43yrs, R/o. H. No: 1-4-515/3/3/1, Panchamukhi HanumanColony, Dist: Kamareddy-503111. ...Opponent No. 1 to 4

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 01-11-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:NIZAMABAD
ARB No. 100 of 2023

Between:
Kapil Chits (kakatiya) Pvt. Ltd., Nizamabad-3 Branch. ...Disputant
And
Vijay Kumar More & Others ...Opponents

TO,
2. Anupala Poshanna, S/o. Gangadhar, Age: 54years., Occ: School Assistant (Maths), O/o. Z.P.H.S Vill: Mudakpally, Mdl: Mugpal, Dist: Nizamabad, R/o. H. No: 11-1-448/1, Chandra Shekar Colony, Subhashnagar, Nizamabad-503002. Cell No: 9948534880.
4. Meka Sudhakar Reddy, S/o. Hanmanth Reddy, Age: 56years., Occ: School Assistant (Telugu), O/o.Z.P.H.S, Vill: Mudakpally, Mdl: Mugpal, Dist: Nizamabad, R/o. H. No: 10-14-1931,Anand Nagar, Sitaram Nagar Colony, Nizamabad-503002. Cell No: 9059041585.
5. Munipally Chakradhar, S/o. Narsaiah, Age: 45years., Occ: School Assistant (English), O/o. Z.P.H.S, Vill: Mudakpally, Mdl: Mugpal, Dist: Nizamabad, R/o. H. No: 1-1-64/1, Vinayak Nagar, Nizamabad-503001. Cell No: 9491589110.
...Opponent No. 2,4,5

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 01-11-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:NIZAMABAD
ARB No. 104 of 2023

Between:
Kapil Chits (Hyderabad) Pvt. Ltd., Kamareddy Branch. ...Disputant
And
Keesari Krishna & Others ...Opponents

TO,
1. Keesari Krishna, S/o. Sathya Ramulu, Age: 28years, Occ: Agriculture, R/o. H. No: 3-60, Vill: Kondapur, Mdl: Tadwai, Dist: Kamareddy-503110. Cell No: 9010979934.
2. Yesu Anjaiah, S/o. Ramalingam, Age: 44years., Occ: Driver, O/o. T.S.R.T.C, Kamareddy Depo, Staff No: 677149, R/o. H. No: 4-105, Vill: Kondapur, Mdl: Tadwai, Dist: Kamareddy-503110. Cell No: 6821420095.
3. Golla Yadagiri, S/o. Rajaiah, Age: 32years, Occ: Artisan Grade-II, O/o. Transco Art. Ao at Nizamabad, R/o. H. No: 1-106/B, Vill: Kondapur, Mdl: Tadwai, Dist: Kamareddy-503110. Cell No: 9010263689.
4. Kompali Vara Prasad, S/o. Hanmaiah, Age: 30years., Occ: Assistant Executive Engineer, O/o. Dy.Executive Engineer, V&QC (RWS&S) Sub-Division at Kamareddy, R/o. H. No: 2-63/4, Vill: Kondapur,Mdl: Tadwai, Dist: Kamareddy-503110. Cell No: 9989534662.
6. Keesari Manjula, W/o. Krishna, Age: 25years., Occ: House Hold, R/o. H. No: 3-60, Vill: Kondapur, Mdl: Tadwai, Dist: Kamareddy-503110. Cell No: 9010979934.-503101.Cell No: 9000631315.
...Opponent No. 1 to 4 & 6

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 01-11-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:NIZAMABAD
ARB No. 105 of 2023

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Bodhan Branch. ...Disputant
And
Palthya Bhaskar & Others ...Opponents

TO,
1. Palthya Bhaskar, S/o. Pool Singh, Age: 33years, Occ; Agriculture, R/o. H. No: 1-85/1, Sangam,Vill: Ankole Thanda, Mdl: Birkoor, Dist: Nizamabad-503301. Cell No: 9949918468.
2. Nenavath Jayachand, S/o. Laxman, Age: 48years, Occ: School Asst (Social), O/o. M.P.U.P.S at Jukkal, R/o. H. No; 2-44/26, Vill Jallapally, Mdl: Kotagiri, Dist:: Nizamabad-503207. Cell No: 6300395751.
3. Karka Santhosh, S/o. Maruthi, Age: 34years., Occ: S.G.T O/o. M.P.U.P.S at Jukkal, R/o. H. No: 2-60/1, Mattamgally, Mdl: Bichkunda, Dist: Kamareddy-503306. Cell No: 9491622548.
...Opponent No. 1 to 3

Take notice that the above dispute filed against you and others for recovery of amount,the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 01-11-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:NIZAMABAD
ARB No. 99 of 2023

Between:
Kapil Chits (kakatiya) Pvt. Ltd., Nizamabad-3 Branch. ...Disputant
And
Guguloth Kranthi Kumar & Others ...Opponents

TO,
1. Guguloth Kranthi Kumar, S/o. Shankar, Age: 34yrs., Occ: Naib Tahsildar, O/o. Collectorate Office, Nizamabad, R/o. H No: 4-95, Vill: Ankole Thanda, Mdl: Birkoor, Dist: Nizamabad-503321. Cell No: 9848887443.
2. Badavath Devi Singh, S/o. Jagmal, Age: 33yrs., Occ: Senior Assistant, O/o. D.D.O. & Dy. Tahsildar,Navipet, Dist: Nizamabad, R/o. H. No: 5-150/2, Vill: & Mdl: Makloor, Dist: Nizamabad-503213. Cell No: 9959491971.
3. Madarapu Arvaind, S/o. Mallesham, Age: 31yrs, Occ: Junior Assistant, O/o. Collectorate Office, Nizamabad, R/o. H. No: 9-31, Vill: & Mdl: Bheemgal, Dist: Nizamabad-503307. Cell No: 9849692822.
4. Nunavath Venkat Singh, S/o. Harjya, Age: 31yrs., Occ: Junior Assistant, O/o. Collectorate Office, Nizamabad, R/o. H. No: 3-10-449/1, Chandra Nagar, Mdl: Varni Road, Dist: Nizamabad-503201. Cell No: 99492667460.
5. Shivarathri Venkata Swamy, S/o. Mallaiah, Age: 27years, Occ: Junior Assistant, O/o. Collectorate Office,Nizamabad, R/o. H. No: 8-39/1, Vill: Bellal, Mdl: Bodhan, Dist: Nizamabad-503180. Cell No: 9063116841.
6. Mandapally Ramesh Babu, S/o. Veeraiaha, Age: 31years, Occ: Senior Assistant,O/o. Telangana State Civil Supplies Corp, Nizamabad, R/o. H No: 6-15-515, Sanjeevaiah Colony, Subhashnagar, Nizamabad-503002. Cell No: 8096200311.
...Opponent No. 1 to 6

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 01-11-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:NIZAMABAD
ARB No. 107 of 2023

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Bodhan Branch. ...Disputant
And
Ambaji Badavath & Others ...Opponents

TO,
1. Badavath Ambaji, S/o. Vasanth Rao, Age: 30years, Occ : Branch Post Master, O/o. India Post, Vill: Hunsa, Mdl: Bodhan, Dist: Nizamabad, R/o. H. No: 9-8/1, Vill: Rupla Nayak Thanda, Mdl: Gannaram, Dist: Nizamabad-503164. Cell No: 8686860494.
2. Mangi Prashanth Kumar, S/o. Narsaiah, Age: 30years, Occ: Postal Assistant, O/o. Head Office, Nizamabad, R/o. H. No: 11-1-1847/1/B, Road No: 5, Maruthi Nagar, Near: Krishna Mandir, Nizamabad-503002. Cell No: 9550457488.
3. Neela Gangadhar, S/o. Sayanna, Age: 51years, Occ: Post Man, O/o. India Post at Bodhan, R/o. H. No: 4-105, Vill: Mirzapoor, Mdl: Birkur, Dist: Nizamabad-503185. Ph No. 8500234780.
4. Nomula Naveen, S/o. Sudhakar, Age: 32yrs, Occ: Postal Assistant, O/o: India Post, Vill: Mosra, Mdl: Varni, Dist: Nizamabad, R/o. H. No: 6-7/3, Vill: Mosra, Mdl: Varni, Dist: Nizamabad-503201. Cell No: 9704944348.
...Opponent No. 1 to 4

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 01-11-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:NIZAMABAD
ARB No. 106 of 2023

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Bodhan Branch. ...Disputant
And
Rachakatla Kavitha & Others ...Opponents

TO,
1. Rachakatla Kavitha, W/o. Ellaiah, D/o. Kura Laxmaiah, Age: 46yrs, Occ : Govt S.W Girls Hostel Water Women, atVarni, R/o. H. No: 4-2-204, Hanuman Takidi, Mdl: Bodhan, Dist: Nizamabad.
2. Singitham Vittal, S/o. Ramulu, Age: 55yrs, Occ: Hostel Welfare Officer at Govt S.WBoys Hostel at Yellareddy, R/o. H.No; 1-60, Vill: Rudraram, Mdl: Yellareddy, Dist: Kamareddy.
3. Putti Bhumaiah, S/o. Rajanna, Age: 45yrs, Occ: Business, R/o. H. No: 2-2, Vill: Somarpet, Mdl: Yellareddy, Dist:Kamareddy.
4. Bestha Hanmanth, S/o. Yadagiri, Age: 33yrs., Occ: Police Constable-400 at Nizamabad R/o. H. No: 2-2, Vill: Somarpet,Mdl: Yellareddy, Dist: Kamareddy.
5. Kamasani Suvarna Jyothi Laxmi, D/o. Kamasani Komaraiah,W/o. Kamasani Madhu, Age: 46yrs., R/o. H. No: 4-4-404,Vill: Shakkarnagar, Mdl: Bodhan, Dist: Nizamabad.
6. Deme Parvaiah, S/o. Gangaram, Age: 45yrs., Occ: Govt S.W Boys Hostel at Yellareddy, R/o. H. No: 2-3-53, Vill: & Mdl:Lingampet, Dist: Kamareddy.
7. Rachakatla Uday, S/o. Yellaiah, Age: 30yrs., Occ: Pvt Empl, R/o. H. No: 4-2-204, Hanuman Takidi, Mdl: Bodhan, Dist:Nizamabad.
...Opponent No. 1 to 7

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 01-11-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:NIZAMABAD
ARB No. 103 of 2023

Between:
Kapil Chits (Hyderabad) Pvt. Ltd., Kamareddy Branch. ...Disputant
And
Pavan Kumar Manekar & Others ...Opponents

TO,
2. Manekar Limbadri, S/o. Seetharam, Age: 36years., Occ: Artisan Gr-II, O/o. Divisional Engineer Elec., OP Division, T.S.N.P.D.C.L at Kamareddy, R/o. H. No: 5-3-806, Vidyanagar Colony, Dist: Kamareddy-503111. Cell No: 9032502708.
3. Kasarla Vinayak Rao, S/o. Bhaktha Prahlad Rao, Age: 54yrs, Occ: Office Sub-Ordnate, O/o. Z.P.H.S, Vill: Jangampally, Mdl: Bhiknoor, Dist: Kamareddy, R/o. H. No: 49/2, Guru Ragavendra Colony, Dist: Kamareddy-503111. Cell No: 9951264030.
...Opponent No. 2, 3

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 01-11-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:NIZAMABAD
ARB No. 109 of 2023

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Bodhan Branch. ...Disputant
And
Paisa Sudhaker & Others ...Opponents

TO,
1. Paisa Sudhaker, S/o. Ram Chander, Age: 42years, Occ: Private Employee, R/o. H. No: 4-4-259,Blold -49, Vill: Shakker Nagar, Mdl: Bodhan, Dist: Nizamabad-503185. Cell No: 9989536537.
2. Kommu Anuradha, D/o. Chandraiah, Age: 46years, Occ: S.G.T O/o. Gazetted Head Master, School Complex,Vill: Saloora, Mdl: Bodhan, Dist: Nizamabad, R/o. H. No; 4-4-96, Vill: Shakkar Nagar, Near: Mazdoor Sadan, Mdl: Bodhan, Dist: Nizamabad-503180. Cell No: 8639470642.
3. Gaikwad Devidas, S/o. Gangaram, Age: 49years., Occ: Assistant Prof. Of Zoology, O/o. Girraj Govt College, at Nizamabad, R/o. H. No: 2-60, Vill: Bhavanipet, Mdl: Bodhan, Dist: Nizamabad-503185. Cell No: 7816098090.
4. Mallapuram Sai Babu, S/o. Poshetty, Age: 43years., Occ: D.R.D.A-T.S.H.R.P, at Mdl; Kotagiri, Dist: Nizamabad, R/o. H. No: 2-1/1, Vill: Bhavanipet, Mdl: Bodhan, Dist: Nizamabad-503185. Cell No: 8790990221.
5. Mutyala Nagesh, S/o. Devaiah, Age: 41years., Occ: School Assistant, O/o: Gazetted Head Master School Complex, Vill: Saloora, Mdl: Bodhan, Dist: Nizamabad, R/o. H No: 4-7-4/1, Behind Sri Ramalayam, Vill: Shakkar Nagar, Mdl: Bodhan, Dist: Nizamabad-503185. Cell No: 9010700210.
6. Thalware Ramesh, S/o. Govindu, Age: 45years., Occ: TGT (Hindi), O/o. Telangana State Model School, Vill: Ambam, Mdl: Varni, Dist:: Nizamabad, R/o. H. No: 3-20/6, Baker Form, Vill: Hegdoli, Mdl: Kotagiri, Dist: Nizamabad-503027. Cell No: 8247888983.
...Opponent No. 1 to 6

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 01-11-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ కొండంత అండగా ఉంటుందని, అధికారంలోకి వచ్చిన వెంటనే అలాంటి వారికి గుర్తిస్తామని మాజీ ఎమ్మెల్సీ, నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. శనివారం ఇందల్‌వాయి మండలంలోని ఇందల్‌వాయి గ్రామంలోని తుమ్మల రాజు తండ్రి తుమ్మల నారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన తోట చిన్న రాజన్న భార్య ఇటీవలే గుండెపోటుతో మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు కేజీబీవీ విద్యార్థిని ఎంపిక



భవానీని అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు చెందిన మైథిలి 8వ తరగతి విద్యార్థిని సౌత్ జోన్స్ సబ్ జూనియర్ జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రత్యేక అధికారిని గరిగే భవాని శనివారం తెలిపారు. ఈ నెల 6వ తేది నుండి 8 వ తేది వరకు తమిళనాడు రాష్ట్రంలోని కృష్ణగిరి జిల్లాలో నిర్వహించే పోటీలకు తెలంగాణ బాలికల జట్టుకు మైథిలి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎంపికైన క్రీడాకారిణిని పీఈటీ స్రవంతి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ప్రభుత్వం స్పందించకుంటే
ఆమరణ నిరాహార దీక్ష

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల గోవర్ధన్
- 13వ రోజుకు ఆశావర్కర్ల నిరవధిక సమ్మె
- మంత్రి కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలపై నిరసన

నవతెలంగాణ-విలేకరుల బృందం

కంఠేశ్వర్ : ఆశావర్కర్ల సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల గోవర్ధన్ హెచ్చరించారు. ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె 13వ రోజుకు చేరింది. నిరాహార దీక్షలో కూర్చున్న ఆశా వర్కర్లకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల గోవర్ధన్ పూలమాలలు వేసి దీక్షను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వానికి చేతకావడం లేదని, సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం సమ్మె విచ్ఛిన్నాలకు పాల్పడుతున్నారని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 18000 చెల్లించాలని హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగి రాకపోతే ఆమరణ నిరాహార దీక్షకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ నిరాహార దీక్షలో సుకన్య, సిహెచ్ నర్స, శివరంజని, బాలమణి, షాహిన్, కవిత రాణి, రాధ కూర్చున్నారు.

వర్ని : మండల కేంద్రంలో ఆశా కార్యకర్తల నిరవధిక సమ్మె 13వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా శనివారం ఆశా కార్యకర్తలు సమ్మె శిబిరం నుంచి ఖాళీ ప్లేట్లు వాయిస్తూ, సుభాష్ చంద్రబోస్ చౌరస్తాకు చేరుకుని ప్రభుత్వం తమ ఆకలి కేకలను పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఆశా కార్యకర్తల కష్టాలను పట్టించుకోకపోతే సమ్మెను మరింత తీవ్రతరం చేస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆశా కార్యకర్తల పోరాటానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి.విఠల్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆశాకార్యకర్తలు వాణి, భూలక్ష్మి, గంగామణి, సునీత, గంగా, పద్మ సవిత అరుణ తదితరులు పాల్గొన్నారు.



కంఠేశ్వర్ : నిరవధిక సమ్మెలో పాల్గొన్న ఆశాలు, నాయకులు

బోధన్ టౌన్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బోధన్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా కార్యకర్తలు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 13వ రోజుకు చేరింది. కార్యక్రమంలో రాజేశ్వరి, సూదమ్మ, ఈ విజయ, దివ్య, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో 13వ రోజుకు సమ్మె చేరుకుంది. కార్యక్రమంలో ఆశావర్కర్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గైని రాజమణి, తాటి విజయ, పంచశీల, కుంట అనిత, అనసూయ, విజయలక్ష్మి, పద్మ స్వరూప, అబ్బవ్వ, దేవకర్ణ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి ఆశాల నిరసన..

కమ్మర్‌పల్లి : తమ డిమాండ్లు పరిష్కరించాలని ఆశా కార్యకర్తలు చేస్తున్న నిరవధిక సమ్మె కొనసాగుతుంది. మండలంలోని బషీరాబాద్ చౌరస్తా వద్ద కొనసాగుతున్న చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశాల సమ్మె శనివారంతో 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు బషీరాబాద్ చౌరస్తా వద్ద రాష్ట్ర ఐటీ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు శాంతి మాట్లాడుతూ 13 రోజులుగా ఆశా కార్యకర్తలు సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైనది కాదన్నారు. ఆశాల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షురాలు లావణ్య, కోశాధికారి సంధ్య, కార్యదర్శి మమత, సహ కారదర్శి లత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వర్ని : ఖాళీ ప్లేట్లతో నిరసన వ్యక్తం చేస్తున్న ఆశాలు

కేటీఆర్ ఆశా కార్యకర్తలకు క్షమాపణలు చెప్పాలి..

కోటగిరి : హన్మకొండలో కేటీఆర్ పర్యటన సందర్భంగా ఆశా కార్యకర్తలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరగా, పనికిమాలిన యూనియన్లు పెట్టుకొని పసలేని వాళ్ళ మాటలు వింటున్నారని, ఎవరో రెచ్చగొడితే రెచ్చిపోతున్నారంటూ మాట్లాడిన మాటలను నిరసిస్తూ, సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ మాట్లాడుతూ, మంత్రి కేటీఆర్ ఆశా కార్యకర్తలను కించపరుస్తూ, వారి పోరాటాలను హేళన చేసి, మహిళా సమాజాన్ని అవమానపరిచారని మండిపడ్డారు. కరోనా సమయంలో ఆశా కార్యకర్తల సేవలను ప్రభుత్వం కొని యాడిన సంగతి మర్చిపోవద్దన్నారు. మంత్రి కేటీఆర్ మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకొని, ఆశా కార్యకర్తలకు, మహిళా సమాజానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సుజాత, రేష్మ, స్వప్న, అనిత, కమల, పోషవ్వ, సమత, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలో ఆశా వర్కర్ల సమ్మె కొనసాగుతుంది. కార్యక్రమంలో కవితా, రేఖ, సుజాత, రేవతి, పావని శ్యామల, లావణ్య, నాజీయా, అజ్మీర, శారద, తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో..

కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మార్వో

నవతెలంగాణ-ఏర్గట్ల

మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో మహమ్మద్ యూసుఫ్ చేతుల మీదుగా బట్టాపూర్ 1, దోంచంద 2, గుమ్మిర్యాల్ 2, తాళ్ళరాంపూర్ 3, తడపాకల్ 1, తొర్తి 1, ఏర్గట్ల 4 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ.. తమ కుటుంబాలకు సహకారం అందించిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, సర్పంచ్లు గుల్లే లావణ్య గంగాధర్, భాను ప్రసాద్, ఎంపీటీసీ జక్కని మధుసూదన్, తాళ్లరాంపూర్ పీఏసీఎస్ అధ్యక్షులు పెద్దకాపుల శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అష్రాఫ్, మైనార్టీ నాయకుడు జైనోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్మికులు

నవతెలంగాణ-బోధన్ టౌన్

సీఎం ఇచ్చిన మాట ప్రకారం కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు బి.మల్లేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జే.శంకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలోని మహాలక్ష్మి మందిర్ నుంచి షర్బత్ కెనాల్, అంబేద్కర్ చౌరస్తా, రైల్వే గేట్ మీదుగా బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వరకు మున్సిపల్ కార్మికులతో ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు ధర్నా చేసి డిమాండ్లతో కూడిన సమ్మె పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు జి.సీతారాం, పర్వయ్య, గంగారాం, కె.సంజీవ్, డి.రాజు, జి.శంకర్, గంగామణి, మరియమ్మ, సైదమ్మ, పార్వతీ, లావణ్య కళావతి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమిపూజ




భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆరుట్ల రాజేశ్వర్, సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, ఎంపీపీ రజని కిషోర్, జడ్పీటిసి మేక విజయ సంతోష్ భూమిపూజ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ నిధుల నుంచి 33 లక్షల రూపాయలు మంజూరు కాగా ఆ నిధులతో కాంట్రాక్టర్ నాణ్యతతో భవన నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు దగ్గరుండి పనులను పర్యవేక్షించాలన్నారు. ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చే చాలామంది యువతకు నేడు ఉద్యోగాలు లభించాయని, ప్రతి గ్రామంలో గ్రంథాలయ శాఖలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాఠకులకు అందుబాటులో ఉంచేందుకు అన్ని రకాల పుస్తకాలను ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపీఓ గౌస్ ఉద్దీన్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ అగ్గు నారాయణ, స్థానిక నాయకులు సాయాగౌడ్, నారాయణ, ఆనంద్ కుమార్, అనిల్, జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది రాజేశ్వర్, తారకం, సంపత్ కుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మంధర్నలో బతుకమ్మ చీరలు పంపిణీ




నవతెలంగాణ-బోధన్

సాలూర మండలం మంధర్న గ్రామంలో శనివారం ఎంపీపీ బుద్దె సావిత్రి మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రభుత్వం మహిళల గౌరవం కోసం చీరలను పంపిణీ చేస్తుందని తెలిపారు. కావున మహిళలు చీరలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సర్పంచ్ గంగాధర్ యువకులకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు బుద్దె రాజేశ్వర్, సర్పంచ్ రావుబా గంగాధర్, నాయకులు నాగురావు, రాజ్‌కుమార్, వెంకటేశ్, గంగాబాయి, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌గా ఎంపికైన వారికి సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కేశ్‌పల్లి గ్రామంలోని నలుగురు యువకులు పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజాగౌడ్ (పిఈటి) జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి అజ్మీరా రాజా, బాదావత్ యశ్వంత్, ఉప్పులపు నితీన్, కొట్టం రాజ శేఖర్‌ను కేశ్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచు మైదం మహేశ్వర్, ఉపసర్పంచ్ మోత్యారి భాస్కర్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యులు మున్నూరు గంగాధర్, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, కానిస్టేబుల్‌గా ఎంపికైన యువకుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికుల ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మున్సిపల్ కార్మికులకు నెలకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని, కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ఇతర సమస్యల పరిష్కారం కోసం సోమవారం చేపట్టే మున్సిపల్ కార్మికుల చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో శ్రామిక భవన్, కోటగల్లిలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికులు దేవుళ్ళని పొగడ్తల్లో ముంచెత్తారే తప్ప, మున్సిపల్ కార్మికులకు తగిన విధంగా జీతాలు పెంచలేదని ఆరోపించారు. సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కె.రాజేశ్వర్, గోవర్ధన్, శివకుమార్, కిరణ్, కళావతి, రవి, లక్ష్మి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం రద్దు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ హైదరాబాద్ ఆదేశాల మేరకు ఈనెల 6న జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘంను రద్దు చేయనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి జి.రాజనర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల చట్టం 1964 సెక్షన్ 14(2) (బి) ప్రకారం ఉమ్మడి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నుండి 02 లేదా 03 నూతన మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలు, నూతన జిల్లాలో ఏర్పడితే, ప్రస్తుతం ఉన్న ఉమ్మడి జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సెక్షన్ 14(2)(బి) ప్రకారం రద్దవుతుందని పేర్కొన్నారు. అందువలన రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ మెమో నెంబర్ 2502/ఇ2/2020, తేదీ 26.09.2023 ప్రకారం జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘంను రద్దుచేసి, నూతన జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలను ఏర్పరచుకొనుటకు తగుచర్యలు తీసుకుంటామని తెలిపారు.

పంచాయతీ సిబ్బందికి దుస్తుల అందజేత

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా గ్రామపంచాయతీ సిబ్బందికి సర్పంచ్ గౌరాజీ లలిత రాఘవేందర్ దసరా పండుగను పురస్కరించుకొని దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్, గ్రామ కార్యదర్శి బి.రాణి, కారోబార్ రమేష్, సాయిలు, సిబ్బంది, ఫాస్సి ఉద్దీన్, అర్బాజ్, లాలు తదితరులు పాల్గొన్నారు.

షీ టీం ఆధ్వర్యంలో బాలుర ఉన్నత పాఠశాలలో అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

ఈవ్‌టీజింగ్ చేస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాలని, ఎవరైనా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, ఈవ్‌టీజింగ్ చేసినా షీ టీంకు సమాచారం ఇవ్వాలని సబ్ డివిజన్ షీటీం కానిస్టేబుళ్లు, విగ్నేష్, సుమతి అన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం సైబర్ క్రైమ్‌పై విద్యార్థినీలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థినిలు, ఉద్యోగినిలు, మహిళలు ఈవ్‌టీజింగ్, వేధింపులకు గురైతే పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన షీటీంకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన మహిళలు, విద్యార్థినిల పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈవ్ టీజింగ్‌కు గురయ్యేవారు భయపడకుండా సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తామన్నారు.

బోర్గంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం గ్రామంలో సిసి రోడ్డు పనులను జెడ్పిటిసి మేక విజయ సంతోష్, సర్పంచ్ పార్థ వాణి సాయిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధుల నుంచి తొమ్మిది లక్షల రూపాయలు మంజూరు కాగా ఆ నిధులతో పనులను ప్రారంభించామన్నారు. నాణ్యతతో కూడిన పనులు జరిపించాలని వారు కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఫెరోజ్ ఉద్దీన్, ఎంపీటీసీ రుక్మిణి, సింగిల్ విండో చైర్మన్ మొహీనుద్దీన్, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత లోపించొద్దు

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా
- సమీకృత మార్కెట్, కళాభారతి నిర్మాణ పనులు పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఖలీల్ వాడి సమీకృత మార్కెట్, కళా భారతి పనుల్లో నాణ్యత లోపించొద్దని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా అన్నారు. అధికారులతో కలిసి శనివారం ఆయా పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమీకృత మార్కెట్ కళాభారతి నిర్మాణ పనులలో ఎలాంటి నాణ్యత లోపించకుండా ఉండాలని అధికారులకు ఆదేశించారు. పనులను దగ్గరుండి చేయించేలా అధికారులు కృషి చేయాలన్నారు. తప్పనిసరిగా నాణ్యత పాటించి నిర్మాణ పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

కుల సంఘాల కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణానికి నిధులు మంజూరు..

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా నిజామాబాద్ నగరంలోని వివిధ కుల సంఘాల కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణం కొరకు ఎమ్మెల్యే కోటా కింద సిడిపి నిధులు శనివారం మంజూరు చేసిన ప్రొసీడింగ్ కాపీలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్మిక భవనం మార్కెట్ యార్డ్ 50 లక్షలు, మారుతినగర్ కమ్యూనిటీ హాల్ 7.20 లక్షలు, పాటిగల్లీ మున్నూరు కాపు సంఘం 5 లక్షలు, అంబేద్కర్ సంఘం, ధర్మపురి హిల్స్ 5లక్షలు, గంగ పుత్ర సంఘం వినాయక్‌నగర్ 5లక్షలు, చింత చెట్టు మైసమ్మ సమితి 5 లక్షలు, పద్మశాలి ఉద్యోగుల సంఘం 5 లక్షలు, గురడి రెడ్డి సంఘం 5 లక్షలు, నీలకంఠేశ్వర మాల సంఘం 5 లక్షలు, పూసల సంఘం 5 లక్షలు, పద్మశాలి స్కూల్ 5 లక్షలు, మేతరి సంఘం 5 లక్షలు, తెలంగాణ అంబేద్కర్ సంఘం 5 లక్షలు, ముదిరాజ్ సంఘం వినాయక్‌నగర్ 5 లక్షలు, వైశ్య భవన్ తానాగల్లీ 20లక్షలు కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం కొరకు నిధులను మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. కమ్యూనిటీహాల్‌ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసిన వివిధ సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గణేష్ బిగాలకు కృతజ్ఞతలు తెలిపారు.

కుట్టు మిషన్లు పంపిణీ..

రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ తరపున ఎస్‌పిసీ భవన్‌లో మైనారిటీ మహిళలకు కుట్టుమిషన్లను అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ నీతూ కిరణ్, రెడ్‌కో మాజీ చైర్మన్ ఎస్ఏ అలీం, జిల్లా మజ్లిస్ షకీల్ అహ్మద్ ఫాజిల్, కార్పొరేటర్ కబీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నీ సోదరికోలెక్క.. ప్రజలకోలెక్కా..?

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఢిల్లీ లిక్కర్ స్కాంలో నీ సోదరి కవిత కొరకు ఢిల్లీలో ధర్నా చేయడాన్ని ఏ విధంగా చూడాలని, నీకు ఒక లెక్క, తెలంగాణ ప్రజలకు ఇంకో లెక్కనా? అని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నాయకులు అరికెల నర్సారెడ్డి మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలో 11వ రోజు రిలే నిరాహారదీక్షను టిడిపి నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యదాగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నాయకులు అరికెల నర్సారెడ్డి నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేవిధంగా, ఆంధ్రప్రదేశ్‌లో పాలన కొనసాగుతుందని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌పై మండిపడ్డారు. ఏదైనా ఒక స్కీం ఇంప్లిమేషన్ చేయాలంటే, దానికి సంబంధించి క్యాబినెట్ ఆమోదం, పాలన విభాగం, ఈ విధంగా ఉంటుందని, ప్రతీది క్షుణ్ణంగా ఆలోచించి నిజ నిరూపణ జరిగిన తర్వాత, ముందుగా నోటీసులు ఇచ్చి అరెస్టు చేయడం ఒక పద్ధతి, కానీ అర్ధరాత్రి అరెస్ట్ చేయడం ఏమిటని మండిపడ్డారు. తెలంగాణలో కేటీఆర్, చంద్రబాబు అరెస్టుపై తెలంగాణలో ఎక్కడ కూడా నిరసన చేయవద్దని ఆదేశించారని, ప్రజాస్వామ్యం ఏమైనా కేవలం నీ కుటుంబానికే పరిమితమైందా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో నీ సోదరి కవిత కొరకు ఢిల్లీలో ధర్నా చేయడాన్ని ఏ విధంగా చూడాలని, నీకు ఒక లెక్క తెలంగాణ ప్రజలకు ఇంకో లెక్కనా అని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు అవినీతి చేయని ఒక మంచి సీఎం అని అన్నారు. ఒక మంచి లీడర్‌షిప్ ఉన్న తయారుచేసిన గొప్ప నాయకుడని అన్నారు. కార్యక్రమానికి సంఘీభావంగా ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్ పటేల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్, జనరల్ సెక్రెటరీ రెంజర్ల సురేష్, కాంగ్రెస్ నాయకులు రత్నాకర్‌గౌడ్, సిర్ప కిరణ్, నరేష్, అర్బన్ సీనియర్ నాయకులు కోయేడి నర్సింలు, ప్రతాప్‌రెడ్డి, బొబ్బ నరసింహ, కల్లెడ గంగాధర్, షేక్ ఫిరోజ్, అంబికా సత్యనారాయణ, లవంగ రాజు, శంకర్ ముదిరాజ్, తరుణ్, రాజేశ్వర్, జమీల్, రవికుమార్ పాటిల్, చంద్రకళ, రామకృష్ణారెడ్డి, అర్సపల్లి అశోక్, సాయిలు, హరీష్, లక్ష్మీయాదవ్, నాగేశ్వరరావు, చిన్నసాయిలు, నర్సయ్య, శ్రీనివాస్‌రావు, చెరుకూరి శ్రీనివాసరావు, చలసాని శ్రీనివాస్, నిమ్మ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో మాట్లాడుతున్న అరికెల నర్సారెడ్డి